అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 202 | 31-08-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## ప్రారంభమయిన తెలంగాణ అసెంబ్లీ



- దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం
- మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి
- మండలిలో దివంగత సభ్యులకు సంతాప తీర్మానం
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా

2లో

తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలు న్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరి చయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్ ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు.





## మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

- మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి
- శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్

పేజీ 2లో

ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు.



2

## యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు మండిపడ్డ వ్యవసాయ మంత్రి

## గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

- ఎరువుల కొరతపై విమర్శలు
- పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా
- కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపై చర్చకు సిద్ధం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి

వివరాలు 2లో





## మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి

- ఆయన కుటుంబానికి అండగా ఉంటాం
- సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి

పేజీ 2లో

## పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి
సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమన్న శ్రీధర్ బాబు

2



## ప్రజా సమస్యల కోసం నిరంతర పోరాటం

హైదరాబాద్,

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ- సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. రవీంద్రభారతిలో దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు.



పేజీ 2లో

## మరోమారు కాళేశ్వరంపై హరీష్ పిటిషన్

పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న

## రైతులపై స్పందన లేని సిఎం రేవంత్

బిజెఎల్‌పినేత ఎలేటి విమర్శలు

హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముంఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్లో పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని



చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీ-ల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు- అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.

# మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి

### ఆయన కుటుంబానికి అండగా ఉంటాం

### సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పటు–÷–నంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే.. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనాథ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారంభించే కంటే ముందు.. తన నియోజకవర్గంలో బతుకమ్మ పండుగకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజకవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహించారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు–. గోపీనాథ్ కుటుంబానికి మా పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మరోమారు కాళేశ్వరంపై హరీష్ పిటిషన్

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది. తప్పులు చేశారో.. లేదో తేల్చాల్సింది మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కాదని హరీశ్‌రావు అన్నారు. అది తేల్చాల్సింది కోర్టులు, ప్రజలు అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వట్లేదంటే.. అధికార పక్షం భయపడుతున్నట్లే అని పేర్కొన్నారు. వాస్తవాలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటే.. వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరని అర్థం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాటలు చూస్తుంటే.. ఆయనకు వాస్తవాన్ని అంగీకరించడం ఇష్టం లేదని తెలుస్తోందని అన్నారు. ఏ విషయం గురించైనా నిజానిజాలు కోర్టులో తెలుస్తాయని హరీష్ రావు స్పష్టం చేశారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

### వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు

### మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబిఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ–ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

### గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి

### సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్దమన్న శ్రీధర్ బాబు

**హైదరాబాద్,**

:ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. ప్రజలను ఎంతోకాలం తప్పుదోవ పట్టించలేరని అన్నారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు. తాము పూర్తి ప్రజాస్వామికంగా వ్యవహరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు అందరికీ పూర్తిస్థాయిలో అవకాశం ఇస్తామన్నారు. తప్పులు చేసినవారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎందుకు అని భారత రాష్ట్ర సమితి నేతలను ప్రశ్నించారు. తెలంగాణలోనే కాదు.. దేశం మొత్తం యూరియా కొరత ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా కోసం సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒత్తిడి తెచ్చారన్నారు. తమ ఒత్తిడితోనే యూరియా కొంత సాధించినట్లు– వివరించారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు.

# మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

### మోడీ చైనా పర్యటనపై

### సర్వత్రా ఆసక్తి

### శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి–ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు–. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజన్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణం లోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఆసియాలో బలమైన కూటమి ద్వారా అమెరికాను ఎదుర్కోవాలన్న అభిప్రాయం కూడా బలపడుతోంది. భారత్, చైనాలు సఖ్యతగా ఉంటే ఎలాంటి ఒత్తిళ్లనైనా తట్టుకోవచ్చు అంటున్నారు.

# ప్రారభమయిన తెలంగాణ అసెంబ్లీ

### దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం

### మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి

### మండలిలో దివంగత సభ్యులకు సంతాప తీర్మానం

### ఉభయ సభలు సోమవారానికి వాయిదా

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై– శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్‌ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987–88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ– డైరెక్టర్‌గా 1988–93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని–కై– ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు– పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రృత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

### ఎరువుల కొరతపై విమర్శలు

### పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా

### కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్దం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**





శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి



అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు– అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు– పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు– వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన పక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ–ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు– అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు– అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.



# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

## అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు

**వాషింగ్టన్,**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం.. అమెరికా ఫెడరల్ కోర్టు ??వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమనిఅమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# మరోమారు బంగారం, వెండి ధరల పెరుగుదల

**న్యూఢిల్లీ,**

దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు- ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి. దీనికి తోడు సెప్టెంబర్ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాలు గోల్డ్ వంటి సేఫ్ హెవెన్ దిశగా పెట్టుబడిదారులు మారేలా చేస్తోందని రేట్ల పెరుగుదల గురించి బులియన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారం రేటు ఆగస్టు 29తో పోల్చితే 10 గ్రాములకు ఆగస్టు 30న రూ.1640 పెరిగింది. అంటే గ్రాముకు రేటు- రూ.164 పెరగటంతో కొనుగోలు దారులకు ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు- ఆగస్టు 29తో పోల్చితే శనివారం అంటే ఆగస్టు 30న 10 గ్రాములకు రూ.150 పెరుగుదలను చూసింది. బంగారం రేట్లతో పాటు- మరోపక్క వెండి కూడా తమ ర్యాలీని వారాంతంలో కొనసాగిస్తోంది. ఆగస్టు 30న కేజీకి వెండి ఆగస్టు 29తో పోల్చితే రూ.11 వందలు పెరగటంతో తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛమైన సిల్వర్ రేటు- కేజీకి రూ.లక్ష 31వేలకు చేరుకుంది. అంటే గ్రాము వెండి రేటు- రూ.131 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.

# కోటంరెడ్డి హత్యకు కుట్ర

## లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**నెల్లూరు,**

ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిపై దాడి చేసేందుకు జరిగిన కుట్ర వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ కుట్ర చేసిందెవరు? ఆ కుట్ర వెనుక ఉన్నది ఎవరు? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. కోటంరెడ్డి హత్య కుట్ర వీడియోపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వీడియోలో ఉన్న వారిలో ఒకరు ప్రస్తుతం జైలులో ఉండగా.. మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు- సమాచారం అందుతోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకి కుట్రపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. వీడియోలో ఉన్నది రౌడీషీటర్ శ్రీకాంత్ ముఖ్య అనుచరుడు జగదీశ్, మహేశ్, వినీత్, జకీర్, రాజశేఖర్ రెడ్డిగా గుర్తించారు. వారంతా పాత నేరస్థులు అని నిర్ధారించారు. గతంలో పలు నేరాలకి పాల్పడినట్లు- పోలీసులు వెల్లడించారు. జగదీశ్ ఇటీవల అరెస్ట్ అయ్యి, గంజాయి కేసులో రిమాండ్‌లో ఉన్నాడు.

# జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

## ఆయన గెలుపు అవసరముందని వెల్లడి ఐదు వామపక్షాల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,**

ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్‌ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు- వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్‌ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర



రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు- జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు- తెలిపారు. అంతకుముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ-లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ష గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు- వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తా

## నిత్యం ముళ్ల ప్రయాణం నాది

## ఎన్నో సమ్మెట దెబ్బలు తిన్న రాజకీయం

## హత్య బెదరింపు వ్యవహారంపై శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలు

**నెల్లూరు,**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీ షీటర్ల సంభాషణకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.. దీనిపై సోషల్ మీడియా వేదికగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ప్రజల కోసం ప్రాణాలు అర్పించే ఉక్కు సంకల్పం నాది.. నా రాజకీయ జీవితం పూల పాన్పు కాదు.. నిత్యం ముళ్ల మీద ప్రయాణం.. ఎన్నో సమ్మెట దెబ్బలు ఓర్చుకున్న ఈ గుండె తాటాకు చప్పుళ్ళకు బెదరదు.. ప్రజా సేవలో వెనక్కు తగ్గదు.. అంటూ వ్యాఖ్య చేశారు.. ఇక, ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.. ప్రశాంతమైన నెల్లూరులో కొంతమంది రౌడీ షీటర్లు అరాచకాలు చేస్తున్నారు అని దుయ్యబట్టారు.. జులై 1న రౌడీ షీటర్లు కూర్చుని నన్ను చంపాలని మాట్లాడుకున్నారు.. మూడు రోజుల ముందు పోలీసులకు వస్తే.. ఎందుకు నాకు సమాచారం ఇవ్వలేదు..? అని నిలదీశారు.. అసలు, నన్ను చంపితే డబ్బు ఎవరు ఇస్తారనేది పోలీసుల విచారణలో తెలియాలన్నారు.. రాజ్యాధికారం కోసం సొంత ఇంట్లో కుటుంబ సభ్యులను చంపే సంప్రదాయం మా ఇంట్లో లేదని వ్యాఖ్యానించారు. రౌడీ షీటర్లు నా తమ్ముడు గిరిధర్ రెడ్డి అనుచరులు అని ఓ మీడియా రాసిందని మండిపడ్డారు.. విద్యార్థి దశలోనే ఎన్నో పోరాటాలు చేశాను. రౌడీలకు, గుండాలకు భయపడనన్న ఆయన.. వైఎస్ జగన్ ని ధిక్కరించి వీధుల్లోకి వచ్చి పోరాటం చేశాను.. 16 నెలలు అధికారాన్ని వదులుకుని టీ-డీపీలో చేరాను. వైస్సార్సీపీకి సవాల్ విసిరుతున్నా.. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా.. వెనకడుగు వేసిదేలన్నారు.. అసలు, నన్ను చంపితే కోట్లు- రూపాయల డబ్బులు ఇస్తామని ఎవరు చెప్పారో పోలీసులు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి బెదిరింపులకు భయపడను.. నన్ను హత్య చేస్తామని మాట్లాడిన గుండాలకు మా ఇంట్లో చిన్న పిల్లలు కూడా భయపడరు.. నా చివరి శ్వాస, ఓపిక, ఊపిరి ఉన్నంత వరకు ప్రజా జీవితంలోనే ఉంటాను అని ప్రకటించారు కోటంరెడ్డి.. వైసీపీతో నాకు తీవ్రంగా విబేధాలు ఉన్నాయి.. వాళ్ల సోషల్ మీడియా నా మీద విషం చిమ్ముతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతుంటే.. ఒక్కరికి కూడా నేను నష్టం కల్గించలేదన్న ఆయన.. అసలు, వైస్సార్సీపీ నేతలు నన్ను ఎందుకు గెలుకుతున్నారు..? అని ఫైర్ అయ్యారు.. గత ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి నా గన్‌మెన్‌లను తొలగించారని గుర్తుచేశారు. పోలీసులు ఎక్కడా వైఫల్యం చెందలేదు.. రౌడీయిజంపై ఉక్కుపాదం మోపుతున్నారని పేర్కొన్నారు.. పోలీసులు కఠినంగా వ్యవహరించడం వల్లే నిందితులు జైల్లులో ఉన్నారని తెలిపారు.. ఇక, వీడియోలో మాట్లాడిన ఒకరిద్దరు వ్యక్తులు నాకు తెలుసని పేర్కొన్నారు.. నా హత్యకు ఇచ్చిన సుపారీ ఎంత అనేది పోలీసులే తేల్చాలన్నారు.

# కుప్పం చేరుకున్న కృష్ణమ్మ

## పరమసముద్రం వద్ద బాబు జలహారతి

## నీటి చేరికతలో సీమ వాసుల్లో ఆనందం

**చిత్తూరు,**

సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కుప్పం మండలం పరమసముద్రం చెరువు వద్ద హంద్రీనీవా జలాలకు సీఎం జలహారతి ఇచ్చారు. పంచెకట్టుకుని సంప్రదాయ పద్ధతిలో కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు.. వేద మంత్రోచ్ఛారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పంచి జలహారతి ఇచ్చారు.. ఈ జలహారతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం స్థానిక టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.. తమ నియోజకవర్గానికి కృష్ణా జలాలు రావడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. జై చంద్రబాబు... జైజై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కుప్పం ప్రజలు..కుప్పంలో స్త్రీ శక్తి బస్సులో ప్రయాణించారు ముఖ్యమంత్రి చంద్రబాబు .. మహిళలు, రైతులతో కలిసి బస్సులో ప్రయాణించారు.. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగి తెలుసుకున్నారు.. తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు మహిళలు.. చక్కటి సదుపాయాన్ని కల్పించారని.. తమకు డబ్బులు ఆదా అవుతున్నాయని సీఎంతో చెప్పారు.. హంద్రీ - నీవా ద్వారా కృష్ణా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు.. తొలిసారి





కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు సీఎం చంద్రబాబు తెలియజేశారు.. మొత్తంగా సీమ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. కరువు సీమ కాదు.. ఇక నుంచి ధాన్య రాశులను పండించే రతనాల సీమ అని చెప్పుకునే సమయం ఆసన్నమైంది. కృష్ణా జలాలు కుప్పం చేరటమే అందుకు కారణం. శ్రీశైలం నుంచి కృష్ణమ్మ వందల కిలోమీటర్లు ప్రయాణించి కుప్పం చేరుకోవడంతో రాయలసీమలో ఆనందోత్సాహం నెలకొంది. కృష్ణా



జలాలు కుప్పం చేరిన వేళ జలహారతి ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం కుప్పం చేరుకున్నారు. సీమకు పూర్తిస్థాయిలో కృష్ణా జలాలు అనే కలను చంద్రబాబు నిజం చేశారని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే వాటిని ముందుకు తీసుకువెళ్లింది చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల ఇవాళ హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు- భూములకు చేరాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు- ఖర్చు పెట్టారు చంద్రబాబు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. హంద్రీనీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది. హంద్రీనీవా ఆయకట్టు-లో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే...రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు-, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. జులై 17న కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సీఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వడంతో కల నెరవేరింది. ప్రభుత్వ చిత్తశుద్ధి సంకల్పంతో 40 టీ-ఎంసీల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయల సీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువులు అన్ని నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# రైతులకు దెబ్బమీద దెబ్బ !

ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లులో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు- తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేందప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న



సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావవడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి.

# ఏసిబికి చిక్కిన పంచాయితీ కార్యదర్శి

**కరీంనగర్,**

అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎన్ని దాడులు చేసినా.. ఎంత మందిని సస్పెండ్ చేస్తున్నా అవినీతి అధికారుల తీరు మారటం లేదు. చిన్న విషయానికి కూడా పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లాలో అలాంటి ఓ లంచగొండి అధికారిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లా ఏసీబీ దాడుల్లో లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు పంచాయతీ కార్యదర్శి. వీణవంక మండలం చల్లూర్ గ్రామం లో ఇంటి నెంబర్ అలాట్ చేయడానికి ఇరువై వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు పంచాయతీ కార్యదర్శి నాగరాజు. దీంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు బాధితుడు. చెప్పిన టైం లో డబ్బులు ఇవ్వాల్సిందిగా చెప్పిన అధికారులు.. బాధితుడి నుంచి రూ. 25 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హండెడ్ గా పట్టుకున్నారు.

# సిఎంను కలిసిన సందీప్ రెడ్డి వంగా

### పదిలక్షల చెక్కు విరాళంగా అందచేత

**హైదరాబాద్,**

టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూ.10 లక్షల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందించారు. ఈ సందర్భంగా తన సొంత బ్యానర్ భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా, సందీప్ రెడ్డి వంగా పదిలక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కుని అందించారు సందీప్ రెడ్డి వంగా. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరుపు లేని భారీ వర్షాల కారణంగా ఎంతోమంది నష్టపోయారు. అందువల్ల దర్శకుడు సందీప్ రెడ్డి ఈ సహాయం అందించినట్లు- సమాచారం.తెలుగులో అర్జున్ రెడ్డి సినిమాతో -టె-ండ్ సెట్ చేశాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. టాలీవుడ్ లో హిట్ పడగానే బాలీవుడ్ కి మకాం మార్చి అక్కడ కూడా కబీర్ సింగ్, యానిమల్ సినిమాలతో హిందీ ప్రేక్షకులను ఫిధా చేశాడు. ఈ క్రమంలోనే ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' అనౌన్స్ చేసి టాక్ అఫ్ ది ఇంటర్నేషనల్ గా మారాడు. స్పిరిట్ విషయానికి వస్తే.. ఇప్పటికే, ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ చేసుకుంది. త్వరలో షూటింగ్ షురూ కానుంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలు చకచకా జరుగుతున్నాయి. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ప్రభాస్ ఫ్యాన్స్. త్వరలోనే షూటింగ్ అప్డేట్ వచ్చే అవకాశం ఉంది.

# మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: వివేక్

**హైదరాబాద్,**

):మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ లో కార్యకర్తల భేటీలో పాల్గొన్న ఆయన.. మైనార్టీల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారు. అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఒక్క సారి హామీ ఇచ్చామంటే తప్పకుండా నెరవేరుస్తామన్నారు. రహమాత్ నగర్ లో రూ. 20 కోట్ల పనులు మంజూరు చేశామన్నారు. తొందలోనే ఆ పనులు మొదలుపెడతామని చెప్పారు. రహమత్ నగర్ లో ఉన్న శ్మశాన వాటిక సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు మంత్రి వివేక్. ఈ విషయం గురుంచి కలెక్టర్, వక్ఫ్ బోర్డు చైర్మన్ తో మాట్లాడి స్థలం కోసం సర్వే చేయమని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. తొందరలోనే మీకు మంచి కబారస్థాన్ నిర్మాణం చేస్తామన్నారు. మంచి స్థలం రోడ్డు సమస్య లేకుండా కబారస్థాన్ నిర్మిస్తామన్నారు. మైనార్టీల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందన్నారు.

# మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ పట్టణం

### విశాఖ బీచ్ రోడ్డులో డబుల్ డెక్కర్లు

### జెండా ఊపి ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం,**

విశాఖపట్నాన్ని రాజధాని చేస్తామని గత పాలకులు చెబితే అవసరం లేదని మీరు తీర్పిచ్చారంటూ ప్రజలనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రహదారులపై గుంతలు పెట్టిన పాలకులు.. వాటిల్లోనే కొట్టుకు పోయారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలో ఏపీ టూరిజం ఆధ్వర్యంలో డబుల్ డెక్కర్ బస్సులను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన డబుల్ డెక్కర్ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. భారత్‌కు టెక్నాలజీ హబ్‌గా విశాఖపట్నం నగరం ఎదుగుతోందన్నారు. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో డేటా సెంటర్, సీ కేబుల్ వేస్తామని.. ఈ కేబుల్ ద్వారా ఈ నగరంతో మిగతా ప్రపంచం అనుసంధానం అవుతుందని తెలిపారు. అలాగే మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖపట్నం ఎంపి-కై-ందని గుర్తు చేశారు. ఈ విశాఖ నగరం.. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై నగరాలతో పోటీ- పడుతోందని వివరించారు. మహిళలకు విశాఖ సురక్షిత చిరునామాగా మారిందని.. ఇది మనమంతా గర్వపడే అంశమని ఆయన పేర్కొన్నారు. ఇక ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో ప్రయాణించే పర్యాటకుల సౌలభ్యం కోసం సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రూ.250కే 24 గంటలపాటు- ఈ టికెట్టు- వర్తించేలా ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు. పర్యాటకులంతా పర్యావరణహితంగా వ్యవహరించాలని, మన తీరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించేలా ఈ బీచ్‌లు నిర్వహించేందుకు సహకరించాలంటూ పౌరులకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కాగా, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ డబుల్ డెక్కర్ బస్సులు నడవనున్నాయి. ఆర్కే బీచ్ నుంచి తోట్లకొండ వరకు బీచ్ రోడ్డులో ఈ బస్సులు తిరగనున్నాయి. మొత్తం 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు ప్రయాణించనున్నాయి. 24 గంటల పాటు- ప్రయాణించేలా టికెట్ ఛార్జీని రూ.500గా నిర్ణయించారు. అయితే పర్యాటకుల సౌలభ్యం కోసం అందులో సగం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ - హాప్ అఫ్ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్ లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటు-లోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటల పాటు ఒకే టికెట్‌తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్‌లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

# ఆసియా టెక్నాలజీ హబ్‌గా విశాఖ

### విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి

### ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో చంద్రబాబు

**విశాఖపట్నం,**

ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ



హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు- కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్‌కే -టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందని అన్నారు. విశాఖలో ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐటీకి సరికొత్త గమ్యస్థానం విశాఖ అని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో అనేక అవకాశాలున్నాయని వివరించారు. ఈ రంగంలో ఏపీ 50 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కలిగి ఉందన్నారు. వ్యవసాయం నుంచి 35 శాతం జీఎస్డీపీ వచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమే అని వివరించారు. హార్టికల్చర్, లైవ్ స్టాక్, ఆక్వాకల్చర్ రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. దేశంలోని పండ్ల ఉత్పత్తుల్లో 25 శాతం ఏపీ నుంచే ఉన్నాయి. రాష్ట్రంలో 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వాకల్చర్ కొనసాగుతోంది. రైస్‌బౌల్ ఆఫ్ ఇండియాగా ఆంధప్రదేశ్ ప్రసిద్ధి గాంచింది. ఆక్వా, కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు ఉన్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో ఉన్నాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలో ఇప్పటికే 85 శాతం రిజర్వాయర్లు నిండాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజీల సామర్థం 17 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు చొప్పున 20 పోర్టులు నిర్మిస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు నిర్మిస్తామఅని చంద్రబాబు చెప్పారు. మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ- పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు.

# స్పష్టమైన విజన్‌తోనే అభివృద్ధి

### సీఐఐ సదస్సులో లోకేశ్

**విశాఖపట్నం,**

: స్పష్టమైన విజన్ ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు- చేసిన ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఐఐ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి అన్ని వేల ఎకరాలు ఎందుకని ఆనాడు చంద్రబాబును అందరూ అడిగారు. ఇప్పుడు తెలంగాణ జీడీపీలో 11శాతం శంషాబాద్ విమానాశ్రయం నుంచే వస్తోంది. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరుల ఏర్పాటు- దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో పరిపాలన చూసే కేంద్రం అండగా ఉంటోంది. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. 15శాతం వృద్ధిరేటు- దిశగా వెళ్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టగలిగాం అని వివరించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హరికృష్ణకు చంద్రబాబు నివాళి

**అమరావతి,**

నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. 'నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాను. కేవలం బంధుత్వం మాత్రమే కాదు.. అంతకంటే ఎక్కువగా ఆత్మీయతను, స్నేహాన్ని మేమిద్దరం పంచుకున్నాం. కుటు-ంబ సభ్యులకే కాదు.. పార్టీ కార్యకర్తలు, ప్రజలు, నందమూరి అభిమానులకు కూడా ఆత్మీయతను పంచిన మంచి మనిషి హరికృష్ణ' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# 129 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన

**విజయవాడ**

ఎన్నికల నిర్వహణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో కొత్తగా 129 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలను రూపొందించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం అన్నారు. స్థానిక కలెక్టరేట్ ఎవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 (ఎస్ఐఆర్ 2026) ముందస్తు సన్నాహకంలో భాగంగా నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ నిర్వహించామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో 1200 ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాన్ని హేతుబద్ధీకరించి కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, సమీప పోలింగ్ కేంద్రంలో విలీనం చేయాలని ఆదేశించారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1792 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో 295 పోలింగ్ కేంద్రాలలో 1200 మంది ఓటర్లు మించి ఉన్నారన్నారు. అదనంగా ఉన్న ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రంలో విలీనం చేసి కొత్తగా మరో 129 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత ప్రతిపాదనలను రూపొందించామన్నారు. వీటితో ప్రస్తుతం ఏర్పాటు చేసిన 129 పోలింగ్ కేంద్రాలతో కలిపి జిల్లాలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 1921 కి చేరిందన్నారు. జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేశామన్నారు. పోలింగ్ కేంద్రం వారీగా బూతు స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. పార్టీలకు అందజేసే ఓటర్ల జాబితాలో సెర్చ్ అప్షన్ సౌకర్యం కల్పించాలని, మరణించిన ఓటర్లను (డెత్ డేటా) ఎప్పటికప్పుడు అప్‌డెట్ చేయాలని ఇందుకు రిజిస్ట్రార్ ఆఫ్ డెత్ రికార్డ్సనుండి డేటాను పొంది అప్‌డెట్ చేయాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# సెంచరీ చేజార్చుకున్న చాలా మంది ఆటగాళ్ళు

క్రికెట్‌లో ఏ ఆటగాడికైనా పరుగులు చేయడం మాత్రమే కాదు జట్టుకు విజయాలు అందించాడా లేదా అనేది ముఖ్యం. ఆటగాడు సెంచరీ సాధిస్తే మాత్రం ఆ మ్యాచ్ మరింత ప్రత్యేకంగా మారుతుంది. అదే సమయంలో శతకం చేయడంలో విఫలమయ్యే, చివరి నిమిషంలో సెంచరీ చేజార్చుకున్న ఆటగాళ్ళు చాలా మంది ఉన్నారు. వన్డే క్రికెట్‌లో కొందరు ఆటగాళ్లు ఒక్క సెంచరీ చేయకున్నా జట్టు కోసం తమ వంతు సాయంగా పరుగులు సాధించారు. అలాంటి ఆటగాళ్లు ఎవరెవరున్నారో ఇక్కడ తెలుసుకుందాం. ఆ ఆటగాల్లు వన్డే క్రికెట్లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు. కానీ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించారు. సెంచరీ కూడా చేయకుండా వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన టాప్ 7 ఆటగాళ్లలో ఎక్కువ మంది పాకిస్తాన్ ప్లేయర్లు ఉన్నారు. ఈ జాబితాలో ఒక టీమిండియా ఆల్ రౌండర్ కూడా ఉన్నాడు. పాకిస్తాన్ ఆటగాడు మిస్బా-ఉల్-హక్ పేరు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. స్టార్ బ్యాటర్ మిస్బా వన్డేల్లో 162 మ్యాచ్‌ల్లో 43.40 స్ట్రైక్ రేట్‌తో 5,122 పరుగులు సాధించాడు. కానీ %ాణ×%లో మిస్బా అత్యధిక వ్యక్తిగత స్కోరు 96 నాటౌట్. వన్డేల్లో ఒక్క శతకం లేకున్నా అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్.పాకిస్తాన్ మాజీ ఆటగాడు వసీం అక్రమ్ పేరు ఈ జాబితాలో రెండో స్థానంలో ఉంది. 356 మ్యాచ్‌లాడిన వసీం అక్రమ్ 3,717 పరుగులు చేశాడు. వన్డేల్లో అక్రమ్ అత్యుత్తమ స్కోరు 86 పరుగులు. స్టార్ పేసర్‌గా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలు అందించాడు. సెంచరీ





చేయాలన్న కల మాత్రం నెరవేరలేదు.వన్డేల్లో సెంచరీ లేకుండా అత్యధిక పరుగులు చేసిన మూడో క్రికెటర్ కూడా పాకిస్తాన్ ప్లేయరే కావడం విశేషం. కీపర్ బ్యాటర్ మొయిన్ ఖాన్ 219 వన్డే మ్యాచ్‌ల్లో 3,266 పరుగులు చేశాడు. వన్డేల్లో మొయిన్ ఖాన్ అత్యుత్తమ స్కోరు 72 నాటౌట్. మిడిలార్డర్ లో జట్టుకు కీలకంగా మారి ఇన్నింగ్స్‌లు ఆడాడు. జింబాబ్వేకు చెందిన ఆటగాడు హీత్ స్ట్రీక్ ఈ జాబితాలో 4వ స్థానంలో నిలిచాడు. మీడియం ఫాస్ట్ బౌలర్, ఆల్ రౌండర్ అయిన హిత్ స్ట్రీక్ సెప్టెంబర్ 2023లో మరణించాడు. జింబాబ్వే జాతీయ జట్టుకు 189 మ్యాచ్‌ల్లో ప్రాతినిథ్యం వహించిన ఈ ఆటగాడు 2,943 పరుగులు చేశాడు. హిత్ స్ట్రీక్ అత్యధిక స్కోరు 79 నాటౌట్ పరుగులు.భారత స్టార్ ఆల్ రౌండర్ ప్లేయర్ రవీంద్ర జడేజా ప్రస్తుతం వన్డే ఫార్మాట్లో కొనసాగుతున్నాడు. 204 వన్డే మ్యాచ్‌లాడిన జడేజా 32.62 సగటుతో 2,806 పరుగులు చేశాడు. వన్డే క్రికెట్‌లో జడేజా అత్యుత్తమ స్కోరు 87 రన్స్. వన్డేల్లో మరో 138 పరుగులు చేస్తే ఈ జాబితాలో 4వ స్థానానికి చేరుకుంటాడు. జడేజా %ాణ×%లలో 51 సార్లు నాటౌట్‌గా నిలిచి జట్టు విజయాల్లో కీలకంగా మారాడు.న్యూజిలాండ్‌కు చెందిన ఆండ్రూ జోన్స్ ఈ జాబితాలో 6వ స్థానంలో నిలిచాడు. జోన్స్ 87 మ్యాచ్‌ల్లో 35.69 సగటుతో 2,784 పరుగులు సాధించాడు. %ాణ×%లలో ఈ న్యూజిలాండ్ ఆటగాడి అత్యుత్తమ స్కోరు 93 పరుగులు.జింబాబ్వే ప్లేయర్ గై విట్టల్ వన్డే ఫార్మాట్లో ఒక్క సెంచరీ కూడా చేయకుండా అత్యధిక పరుగులు చేశాడు. ఈ జాబితాలో 7వ స్థానంలో విట్టల్ ఉన్నాడు. జింబాబ్వే బ్యాటర్ విట్టల్ 147 మ్యాచ్‌ల్లో 22.54 సగటుతో 2,705 రన్స్ చేశాడు. %ాణ×%లలో ఇతడి అత్యుత్తమ స్కోరు 83 పరుగులు.



# బీసీసీఐ అధ్యక్ష పదవికి రోజర్ బిన్నీ రాజీనామా

బీసీసీఐలో పెద్ద మార్పు జరిగింది. అధ్యక్షుడు రోజర్ బిన్నీ తన పదవికి రాజీనామా చేశారని వార్తలు వస్తున్నాయి. ఆయన స్థానంలో ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినట్లు సమాచారం. కొత్త అధ్యక్షుడు ఎన్నికయ్యే వరకు శుక్లా ఈ పదవిని నిర్వహించనున్నారు. రోజర్ బిన్నీ 2022లో సౌరవ్ గంగూలీ తర్వాత బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన జూలై 19న ఆయన 70 ఏళ్ల వసంతంలోకి అడుగుపెట్టారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం 70 ఏళ్లు దాటిన ఏ ఆఫీస్ బేరర్ అయినా.. ఈ పదవిలో కొనసాగలేరు. అందుకే బిన్నీ రాజీనామా చేసినట్లుగా సమాచారం. 65 ఏళ్ల రాజీవ్ శుక్లా 2020 నుంచి బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. సెప్టెంబర్‌లో జరిగే వార్షిక సమావేశంలో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అప్పటి వరకు శుక్లా బీసీసీఐ పనులను చూస్తారు. రాష్ట్ర యూనిట్లు కలిసి కొత్త అధ్యక్షుడిని నిర్ణయిస్తాయి. ఇటీవల జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి శుక్లా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో భారత జట్టుకు కొత్త స్పాన్సర్‌ను ఎంపిక చేయడం





గురించి చర్చించారు. డ్రీమ్ 11 ఇప్పటి వరకు స్పాన్సర్‌గా ఉండేది, కానీ ఇప్పుడు వారు తప్పుకున్నారు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. కానీ కొత్త స్పాన్సర్‌ను ఇంత తక్కువ సమయంలో కనుగొనడం కష్టమని అపెక్స్ కౌన్సిల్ చెప్పింది. టెండర్లు, చట్టపరమైన ప్రక్రియలు, సాంకేతిక అంశాలు పూర్తి చేయడానికి సమయం కావాలి. ఆసియా కప్ కోసం తాత్కాలిక స్పాన్సర్‌ను ఎంచుకోవడం లేదని.. 2027లో జరిగే వన్డే ప్రపంచకప్ వరకు రెండున్నర సంవత్సరాల పాటు భారత జట్టుకు స్పాన్సర్‌గా ఉండే సంస్థ కోసం చూస్తున్నట్లు తెలిపారు.

# పీవీ సింధు అద్భుత విజయం

## క్వార్టర్ ఫైనల్‌కు చేరిన సింధు

బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్, మాజీ ఛాంపియన్ పీవీ సింధు దుమ్మురేపుతోంది. గత కొన్ని నెలలుగా ఫామ్‌లేమితో ఇబ్బంది పడిన సింధు.. ప్రతిష్టాత్మక టోర్నీలో అద్వితీయమైన ప్రదర్శనతో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సింధు 21-19, 21-15 తేడాతో ప్రపంచ రెండో ర్యాంకర్, చైనా షట్లర్ వాంగ్ జి యిపై విజయం సాధించింది. 48 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో పూర్తి ఆధిపత్యం చెలాయించిన సింధు వరుస గేమ్‌లను కైవసం చేసుకుంది.ఈ గెలుపుతో వాంగ్‌పై తన ముఖా ముఖి రికార్డ్‌ను 3-2తో మెరుగుపరుచుకుంది. తొలి గేమ్‌లో ప్రత్యర్థి




నుంచి ప్రతిఘటన ఎదురైనా.. సింధు తన అనుభవంతో గేమ్ పాయింట్ సాధించింది. శుక్రవారం సాయంత్రం 4.20 గంటలకు ప్రారంభమయ్యే క్వార్టర్ ఫైనల్లో ఇండోనేషియా ప్లేయర్ పుత్రి కుసుమవర్ధనితో సింధు తలపడనుంది. 38వ ర్యాంకర్ అయిన పుత్రి కుసమవర్దనితో 12వ



ర్యాంకర్ పీవీ సింధు ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్ ఆడి గెలిచింది. గతేడాది జరిగిన ఉబెర్ కప్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో సింధు 21-15, 21-17 తేడాతో పుత్రి కుసుమ వర్ధానిపై విజయం సాధించింది. ఈ రికార్డ్ ప్రకారం సింధు సునాయసంగా సెమీఫైనల్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది.బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో సింధుకు మెరుగైన రికార్డ్ ఉంది. 2019లో స్వర్ణ పతకం సాధించిన సింధు.. 2017, 2018 టోర్నీలో రజత పతకాలు అందుకుంది. 2013, 2014లో క్యాంస్య పతకాలు సాధించింది. ఈ సారి తిరిగి స్వర్ణం సాధించాలనే పట్టుదలతో ఉంది.పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్-చిరాగ్ 19-21, 21-15,21-17 తేడాతో చైనాకు చెందిన లియాంగ్, వాంగ్ జోడీని మట్టికరిపించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జోడీ ప్రపంచ ఐదో ర్యాంక్ జంటకు షాకిచ్చింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ పిల-తనీషా క్రాస్టో జోడీ ప్రపంచ ఐదో ర్యాంక్ జంటకు షాకిచ్చింది.ప్రిక్వార్టర్స్‌లో భారత ద్వయం ధ్రువ్-పిల 19-21, 21-12, 21-15తో టాంగ్ చున్-యింగ్ సూట్(హాంకాంగ్) జంటపై గెలుపొందింది. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 8-21, 21-17, 21-23తో ఆండర్స్ ఆంథోన్సెన్(డెన్మార్క్) చేతిలో పరాజయం చవిచూశాడు.



# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!

ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి.గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలాఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్



కావాలి. నేను నీకు తలుపు తీయాలి%ొ%' అని ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను.



అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

## ఆరువేల మందికి సేవ..

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లుఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అను భవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది.

ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.


## అదే నా ఆశ

సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించిన ఆత్మసంతృప్తి ఉండదు.

# నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ వచ్చేస్తున్నాయ్!

## ట్రూక్ క్లారిటీ

హెడ్‌ఫోన్లు పెట్టుకుని పాటలు విన్నా, కాల్స్ మాట్లాడినా మనకు కావలసింది శబ్దంలో స్పష్టత. అది ఎంత బాగా ఉంటే మనం అంత హాయిగా ఎంజాయ్ చేయగలం. ఎలక్ట్రానిక్ సంస్థ ట్రూక్, 'క్లారిటీ 5' పేరుతో ఇటీవల ఒక హెడ్‌సెట్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చింది. మన మాటలు అత్యంత స్పష్టంగా వినిపించడం ఇందులోని ప్రత్యేకత. వీటిలో ఉండే సిక్స్ మైక్స్ ఎన్విరాన్‌మెంటల్ నాయిస్ కాన్సిలేషన్ టెక్నాలజీ చుట్టుపక్కల ఉన్న శబ్దాలు వినిపించకుండా మన మాట మాత్రమే వినిపించేలా చేస్తుంది. అవతలి గొంతునూ స్పష్టంగా వినగలిగేలా పని చేస్తుంది. దీనిలోని బ్లూటూత్ సాయంతో ఫోన్‌తో పాటు ట్యాబ్ లేదా కంప్యూటర్‌కు కూడా ఒకేసారి కనెక్ట్ అవ్వచ్చు. అంటే మనం ల్యాప్‌టాప్‌లో సినిమా చూస్తున్నాం. మరోవైపు కాల్ వచ్చింది. వెంటనే సినిమా ఆపి కాల్ మాట్లాడొచ్చన్నమాట. ఒకసారి చార్జింగ్ పెడితే పది గంటల పాటు పనిచేస్తుంది. ధర 1,499 రూపాయలు.




## షేర్వాణీ కొత్తగా

పండగలూ, ప్రత్యేక సందర్భాల కోసం ఆడపిల్లలకు బోలెడు డ్రెస్సులుంటాయి. లాంగ్ గౌన్లు గాగ్రాల నుంచి లంగావోణీ చీరల దాకా సందడి చేసే దుస్తులెన్నో వరసకడతాయి. కానీ కాస్త పెద్ద వేడుకకు కొత్తగా వేసుకోవాలంటే అబ్బాయిలకు అసలైన ఆప్షన్ షేర్వాణీ ఒక్కటే. దానికి కాస్త వెరైటీ జోడిస్తే ఎప్పుడూ వేసుకునే డ్రెస్సే కదా అనిపించదు. అందుకే జేడ్ బై ఎంకే సంస్థ 'ఆయాజ్ కోట్' పేరిట టూ పీస్ షేర్వాణీని రూపొందించింది. కుర్తీపై కోటు ఉన్నట్టుగా విభిన్నంగా కనిపించే దీనికి అడుగున కోటుకన్నా భిన్నమైన అస్తరును వేశారు. లోపలి, బయటి చొక్కాలకు ప్రత్యేకంగా కనిపించేలా పైపింగ్ చేశారు. దీనికి తెలుపు రంగు స్లిమ్‌ఫిట్ ప్యాంటు జోడించారు. మొత్తంగా చూడగానే ఫ్యాషనబుల్‌గా, విభిన్నంగా కనిపించే ఈ షేర్వాణీ సెట్ ధర రూ.96,400. ద్వారా కొనుగోలు చేయొచ్చు.




## డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్ఈడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లోమసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు. %ఎశీబఝఅతీశీఎశీఅఎం.ఎశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.



## లూయిా విటోన్ నగ

ప్రముఖ ఫ్రెంచి లగ్జరీ ఫ్యాషన్ సంస్థ లూయిా విటోన్ తనదైన శైలిలో నగలనూ తయారు చేస్తున్నది. ఇటీవల ఈ బ్రాండ్ నుంచి 'గ్రేస్' పేరిట విభిన్నమైన డిజైన్‌తో ఒక వజ్రాల నెక్లెస్ మార్కెట్లోకి వచ్చింది. బుగాటీ కట్‌గా పిలిచే ఒక ప్రత్యేకమైన కటింగ్ పద్ధతిని దీనిలోని వజ్రాలను మలిచేందుకు వాడారు. గ్రీకు కథల్లో కనిపించే ఫొనిక్స్ పక్షిని పోలిన ఆకృతిలో ఈ నెక్లెస్‌ను రూపొందించారు. మెడలో అందంగా అమరేలా, రెండు 'వి' అక్షరాల కలయికగా దీన్ని డిజైన్ చేశారు. గొలుసులోని డిటాచబుల్ పెండెంట్ తయారీకి తూర్పు ఆఫ్రికా గనుల్లో లభ్యమైన 65 క్యారెట్ల పచ్చను ఉపయోగించారు. అపార నైపుణ్యం కలిగిన శ్రామికులు రెండువేల గంటల పాటు కష్టపడితేనే ఈ గొలుసు తయారవుతుంది. మరిన్ని వివరాలకు లో వెళ్లాలి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక






# మైథలాజికల్ థ్రిల్లర్‌గా మయూఖం

కుశలవ్, తన్మయి జంటగా 'మయూఖం' పేరుతో ఓ మైథలాజికల్ థ్రిల్లర్ తెరకెక్కనున్నది. వెంకట్ బులెమోని దర్శకుడు. సినెటేరియా మీడియా వర్క్స్ పతాకంపై శ్రీలత వెంకట్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది.మైథలాజికల్ థ్రిల్లర్ మూవీ ఇదని, ఆరేళ్లు కష్టపడి ఈ స్క్రిప్ట్ రెడీ చేశానని, దీనినొక ఫ్రాంచైజీలా, ఒక యూనివర్స్‌లా క్రియేట్ చేయబోతున్నామని, వందశాతం ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్‌తో వస్తున్న తొలి ఇండియన్ మూవీ ఇదేనని, వాస్తవ సంఘటనల నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని దర్శకుడు తెలిపారు. సత్యరాజ్, సత్యప్రకాశ్, మకరంద్ దేశ్‌పాండే తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి కెమెరా: సిద్ధం మనోహర్, సంగీతం: ఆర్ ఆర్ ధృవ.



# గ్రాండ్ పేరెంట్స్‌కు ఉచిత ప్రదర్శన



సత్యరాజ్, ఉదయభాను, వశిష్టసింహా, క్రాంతికిరణ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. మోహన్‌శ్రీవత్స దర్శకత్వంలో విజయ్‌పాల్ రెడ్డి అడిదల ఈ చిత్రాన్ని నిర్మించారు. సోషియో, పౌరాణిక అంశాల కలబోతగా సస్పెన్స్ థ్రిల్లర్‌గా సందేశాత్మక కథాంశంతో ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా మహిళా ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుండటంతో నిర్మాతలు ఓ ఆఫర్‌ను ప్రకటించారు. సెప్టెంబర్ 7న గ్రాండ్ పేరెంట్స్ డేను పురస్కరించుకొని ఈ నెల 30, 31న ప్రదర్శించే సాయంత్రం ఆటకు వెళ్లే నలుగురు కుటుంబ సభ్యుల్లో ఇద్దరు గ్రాండ్ పేరెంట్స్‌కు (తాత, అమ్మమ్మ, నానమ్మ) ఉచితంగా సినిమా ప్రవేశం కల్పిస్తామని నిర్మాతలు తెలిపారు. తాత, మనవరాలి చుట్టూ నడిచే కథాంశమిది కాబట్టి ఈ ఆఫర్‌ను ప్రకటిస్తున్నామని మేకర్స్ తెలిపారు.



# దసరాకు కొత్త చిత్రం



బాలకృష్ణ 'అఖండ2 తాండవం' చిత్రం సెప్టెంబర్ 27 విడుదల కానున్నట్టు గతంలో వార్తలొచ్చాయి. బాలకృష్ణ కూడా ఇటీవలే డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. దాంతో ఈ సినిమా వచ్చే 27న విడుదలవ్వడం పక్కా అని అభిమానులు భావించారు. అయితే.. ఇప్పటివరకూ ఈ సినిమా ప్రమోషన్స్ మేకర్స్ మొదలుపెట్టలేదు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం 'అఖండ2 %-% తాండవం' డిసెంబర్‌కు వాయిదా పడిందట. బాలయ్య బ్లాక్‌బస్టర్ 'అఖండ' 2021 డిసెంబర్ 2న విడుదలైంది. దానికి సీక్వెల్‌గా రానున్న 'అఖండ2- తాండవం' కూడా డిసెంబర్ నెలలోనే రానుండటం విశేషం. ఇదిలావుంటే.. మరోవైపు తన నెక్ట్స్ ప్రాజెక్ట్ %చీదీఖ%111కి కూడా రంగం సిద్ధం చేస్తున్నారు బాలకృష్ణ. ఆయనకు బ్లాక్‌బాస్టర్ 'వీరసింహారెడ్డి'ని అందించిన మలినేని గోపీచంద్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రానికి వెంకట సతీశ్ కిలారు నిర్మాత. అక్టోబర్ 2న దసరాకు ఈ సినిమాను గ్రాండ్‌గా లాంచ్ చేసి, వచ్చే ఏడాది దసరా కానుకగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# హరిగాని హరి కథ

హరి ఎడ్లపల్లి, ప్రియా హెగ్డే జంటగా నటిస్తున్న చిత్రం 'హరిగాని హరి కథ'. సర్వేష్ వైవీ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. సురభి హరీందర్ రావు నిర్మాత. ఈ చిత్రానికి సంబంధించిన మొదటి షెడ్యూల్ పూర్తయింది. వినూత్న ప్రేమకథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని, వినోదంతో పాటు హృదయానికి హత్తుకునే భావోద్వేగాలతో సాగుతుందని దర్శకుడు తెలిపారు. మురళీగౌడ్, హర్షవర్ధన్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, శ్రష్టి వర్మ, శివకుమార్‌తో పాటు విదేశి నటి అలేగ్జాండ్రా వేల్వాన్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: ప్రవీణ్ రెడ్డి, సంగీతం: మాధవ ఆడి.

# మోగ్లీకి రామ్‌చరణ్ విషెస్

యువ కథానాయకుడు రోషన్ కనకాల నటిస్తున్న తాజా చిత్రం 'మోగ్లీ 2025'. సందీప్‌రాజ్ దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. అగ్ర హీరో రామ్‌చరణ్ గ్లింప్స్‌ని లాంచ్ చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. హీరో నాని వాయిస్‌తో ఈ గ్లింప్స్ మొదలవ్వడం విశేషం. రోషన్ రగ్గడ్ అవతారంలో ఆకట్టుకున్నాడు. సాక్షి మడోల్కర్ కథానాయికగా, బండి సరోజ్‌కుమార్ విలన్‌గా మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. 2025లో అటవీ నేపథ్యం సాగే ప్రేమకథగా ఈ సినిమా రూపొందినట్టు గ్లింప్స్ చెబుతున్నది. అటవీ నేపథ్య సన్నివేశాలు ఆసక్తికరంగా అనిపించాయి. ఈ చిత్రానికి కెమెరా: రామ మారుతి.ఎం, సంగీతం: కాలభైరవ.





# పెళ్లయిందనే చెబుతా!

విదేశాలకు వెళ్లినప్పుడు చాలా మంది అబ్బాయిలు తనకు లవ్‌ప్రపోజల్స్ చేస్తుంటారని, వారి నుంచి తప్పించుకోవడానికి తనకు పెళ్లయిందని అబద్ధం చెబుతుంటానని అగ్ర కథానాయిక జాన్వీకపూర్ తెలిపింది. ఈ భామ నటించిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'పరమ్ సుందరి' ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి గురించి సరదా సంగతుల్ని పంచుకుంది.'విదేశాలకు వెళ్లినప్పుడు కొందరు యువకులు నాతో సన్నిహితంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. హెూటల్స్‌కు వెళ్లినప్పుడు నా అనుమతి లేకుండానే రకరకాల వంటకాలను తెప్పించి నన్ను ఇంప్రెస్ చేయాలనుకునేవారు. వారిని దూరం పెట్టడానికి నాకు పెళ్లయిందని చెప్పేదాన్ని. లాస్‌ఏంజెల్స్‌కు వెళ్లినప్పుడు ఓ సందర్భంలో కొందరు యువకులకు..నా ఫ్రెండ్, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఓర్రీతో కలిసి ఉన్న ఫొటోలు చూపించి అతనే నా భర్తని అబద్ధం చెప్పాను. వారందరూ నిజమని నమ్మారు కూడా' అని చెప్పింది జాన్వీకపూర్.

# మహిళా వ్యవసాయ విస్తరణ అధికారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ

### బాలకృష్ణను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

### మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు- జిల్లా కలెక్టర్ హెచ్చరిక.

**సూర్యాపేట అక్షర కలం/ ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ తన కింది మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఒక మహిళా వ్యవసాయ విస్తరణాధికారితో అసభ్యంగా ప్రవర్తించినట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చింది. గురువారం రాత్రి 10 గంటల సమయంలో తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ తన కింద పని చేసే తుంగతుర్తి మండలానికి చెందిన ఒక వ్యవసాయ విస్తరణ అధికారిణి తో ఫోన్ లో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఖచ్చితమైన ఆధారాలతో జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న జిల్లా కలెక్టర్ తక్షణమే తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయంపై విచారణ నిర్వహించి వెంటనే నివేదిక సమర్పించాలని ఆయన జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు . జిల్లాలో మహిళా ఉద్యోగుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1 సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు.....



**అక్షర కలం/ ప్రతినిధి :**

వినాయక చవితి నవరాత్రిసందర్భంగా ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహమును దర్శించుకోవాలని బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారిని వారి కార్యాలయంలో కలిసి ఆహ్వానించడం జరిగింది మరియు కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రాజేందర్ రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, ట్రెజరర రాజేశ్వర్, కాలనీ సభ్యులు మురళి మరియు తదితరులు ఉన్నారు.

# కమల నెహ్రూ దవఖానలో బిపి, షుగర్ మందులు నిల్.........

**అక్షర కలం/ ప్రతినిధి:**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ కమల నెహ్రూ దవఖానలో గత నెల నుండి బిపి ,షుగర్ కు సంబంధించిన మందులు అందుబాటులో లేవని ఆసుపత్రికి వచ్చిన బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే మధ్యతరగతి కుటుంబీకులు నెలకు



సరిపడా మందులు ఒకటేసారి తీసుకోవడం అలవాటు చేసుకున్నామని , గత నెల నుండి మందులు అందుబాటులో లేకపోవడంతో బయట మందుల షాపులో కొంతమందికి కొనే పరిస్థితి లేదని ఆసుపత్రి వర్గాలకు ఎన్నిసార్లు చెప్పినా మందుల కొరత ఉందని ,మందులు అందుబాటులోకి రావడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పడంతో చేసేది ఏమీ లేక బయట మందుల షాపులో మందులు కొనుకుంటున్నామని తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన అధునాతన ఎఫ్‌డీపీ

### డీప్ ఫేక్ టెక్నాలజీ, సైబర్ భద్రతలపై సమగ్ర అవగాహన కల్పించిన పరిశ్రమ నిపుణులు

**/హైదరాబాద్**



గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్ఈ) ఆధ్వర్యంలో 'సైబర్ భద్రతలో డీప్ ఫేక్ బెదిరింపులు: గుర్తింపు, నివారణ, నైతిక సవాళ్లు' అనే అంశంపై రెండు వారాల (12 రోజుల) అధునాతన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ) శనివారం విజయవంతంగా ముగిసింది. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) శిక్షణ, అభ్యాసం (ఏటీఏఎల్) అడ్వాన్స్ డ్ పథకం కింద ఆగస్టు 18-30 వరకు దీనిని ఏర్పాటు చేశారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) సృష్టించిన సింథటిక్ మీడియా యొక్క పెరుగుతున్న ప్రమాదాలను ఎదుర్కోవడానికి అధ్యాపకులు, పరిశోధకులను అధునాతన జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఈ ఎఫ్ డీపీని లక్ష్యించారు. డీప్ ఫేక్ జనరేషన్ మెకానిజమ్స్, సైబర్ మోసం, తప్పుడు సమాచారం, దొంగతనాన్ని గుర్తించడం, ఏఐ ఆధారిత గుర్తింపు పద్ధతులు, ప్రతికూల రక్షణ వ్యూహాలు, నైతిక పరిశీలనలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఐఐటీ హైదరాబాదు, ట్రిబుల్ ఐటీ హైదరాబాదు, హైదరాబాదు విశ్వవిద్యాలయం, ఐబీఎం, గూగుల్, టెక్ మహీంద్రా, ఇతర ప్రముఖ ఐటీ సంస్థల ప్రముఖులు పలు నైపుణ్యాలపై ఉపన్యాసాలు, కేస్ స్టడీలు, ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు. డీప్ ఫేక్ ముప్పులకు వ్యతిరేకంగా సైబర్ భద్రతను బలోపేతం చేయడంపై ఇందులో పాల్గొన్న వారికి విలువైన అంతర్దృష్టులను అందించారు. ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో భాగంగా నాలుగు పారిశ్రామిక సందర్శనలను కూడా ఏర్పాటు చేశారు. భారతదేశంలోని అతిపెద్ద ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ అయిన టీ-హబ్, భారతదేశపు అతిపెద్ద ప్రొటోటైపింగ్ కేంద్రం టీ-వర్క్స్, ఐఐటీ హైదరాబాదులోని టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్- అందులోని టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ అటానమస్ నావిగేషన్ జీఎంఆర్ గ్రూపు ఆవిష్కరణ విభాగం జీఎంఆర్ ఇన్నోవెక్స్ లను సందర్శించి, అక్కడి ఆవిష్కరణలు, స్మార్ట్, స్థిరమైన మౌలిక సదుపాయాలపై విలువైన అనుభవాన్ని పొందారు. డీప్ ఫేక్ టెక్నాలజీల యొక్క సమగ్ర అవగాహన, గుర్తింపు పద్ధతులలో నైపుణ్యం, మెరుగైన సైబర్ భద్రతా అవగాహన, ప్రతిఘటనల అమలు, నైతిక, చట్టపరమైన దృక్పథాల గురించి తెలుసుకున్నారు. అలాగే పరిశోధన, పాఠ్యాంశాల అభివృద్ధి, పరిశ్రమ ఔచిత్యం కోసం అవకాశాలు వంటి కీలకమైన అంశాలపై పట్టు సాధించారు. ఎఫ్ డీపీ సమన్వయకర్త ప్రొఫెసర్ అక్కలక్ష్మి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# హిందు ధర్మంలో అన్నదానం మహాదానం

### - బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ గౌడ్

**సూర్యాపేట:**

హిందు ధర్మంలో అన్నదానం మహాదానమని బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎడ్లగోపయ్య విగ్రహం సమీపంలో అంబేద్కర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 42వ వార్షికోత్సవంను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రాజేన్ జాడ్



మహాగణపతి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు రాంబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించ అభినందనీయం అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ప్రాణదానంతో సమానమన్నారు. అన్నదానం స్వీకరించిన ఆశీస్సులు అన్నదాత, విగ్రహ దాత భీమినిరెడ్డి రవీంద్రనాథ్ కుటుంబంపై ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెబల్ శ్రీనివాస్, గాజుల రాంబాయమ్మ, శివ, సాయి, రాజీవ్, సన్ని, ప్రశాంత్, భక్తులు, అంబేద్కర్ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదానాల కన్న అన్నదానం ఎంతో గొప్పది

### -మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా

### -మార్గదర్శి యూత్ గౌరవ అధ్యక్షులు నేరేళ్ళ మధు గౌడ్

**సూర్యాపేట:**

అన్ని దానాల కన్న అన్నదానం ఎంతో గోప్పదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, మార్గదర్శి యూత్ గౌరవ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నేరేళ్ళ మధు గౌడ్ లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నల్లాబావి సెంటర్ లో మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద యూత్ అధ్యక్షులు, అన్నదాన దాత సలిగంటి శ్రీనివాస్ తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.






గణపయ్య ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. తమ యూత్ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా గణపతిని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము నిర్వహించే కార్యక్రమానికి అండగా ఉంటున్న యూత్ సభ్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కారింగుల వేణు, నరేష్, పొలగాని ఉపేందర్, గిరి, వెంకన్న, రాజేష్, మిథున్ సాయి, ఉపేంద్ర చారి, మధు కుమార్ తదితరులు పాల్గొన్నా

# కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలి..... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

విజయవంతంగా జరిగిన 148 సెర్ప్ ఉద్యోగుల బదిలీ

సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. భవనంలో శనివారం జరిగిన సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లాలో సెర్ప్ ఉద్యోగుల బదిలీలు విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో 94 మంది యల్ 2, పది మంది యల్ 1, 44 మంది యం.యస్.సి.సి మొత్తం 148 మంది సెర్ప్ ఉద్యోగులను వారు కోరుకున్న స్థానంలో సీనియారిటీ బట్టి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు. సెర్ప్ ఉద్యోగులు నూతన స్థానంలో ఉత్సాహంతో పనిచేసి వారికి కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆర్. జయశ్రీ, డిపిఎం, ఏపీఎంలు, సెర్ఫ్ ఉద్యోగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల రక్షణలో సమాజం అప్రమత్తంగా ఉండాలి

**చిన్నారులకు రక్షణ పి.ఓ సి ఎస్ ఓ చట్టం- జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలిత కుమారి.**

**అక్షరకలం, సంగారెడ్డి ప్రతినిధి :**

జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నారాయణఖేడ్ డివిజన్‌లోని నిజాంపేట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బేటీ బచావో %–% బేటీ పడావో అవగాహన కార్యక్రమం, జాతీయ క్రీడల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించగా, విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అదే విధంగా నషా ముక్తి భారత్ ప్రతిజ్ఞ చేయడంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భముగా జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ %–% ప్రభుత్వం అమలు చేస్తున్న పి.ఓ సి ఎస్ ఓ చట్టం (%ూతీశీవష్ఱశీఅ శీట జష్ట్రఱశ్రీసతీవఅ టతీశీఎ °వఞబుశ్రీ °టటవఅఎవం ూష్% – 2012) గురించి అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు.,బాలికల సంరక్షణ, విద్యా ప్రాముఖ్యత, %ూజూూ% చట్టం గురించి వివరించారు. మేజర్ ధ్యాన్‌చంద్ సేవలను కొనియాడారు .విద్యార్థులు క్రీడలలో రాణించేలా క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించి ఆరోగ్యాన్ని కాపాడుతాయని తెలిపారు . మేజర్ ధ్యాన్‌చంద్ వంటి మహా క్రీడాకారుల జీవితాలనుంచి ప్రేరణ పొందాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ %–%హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలని



అన్నారు. ఆర్మీలో సేవ చేసిన అనంతరం అయన ప్రత్యేక శ్రద్ధతో హాకీలో గోల్డ్ మెడల్ సాధించారని గుర్తు చేశారు. శ్రద్ధ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. షీ టీమ్ అవసరాన్ని వివరించి, యువత డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, వ్యాపారం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %గ్లాసూ% ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, మహిళా సాధికారత కేంద్ర సమన్వయకర్త పల్లవి, ప్రాజెక్టు సీడీపీఓ సుజాత, ఏసీడీపీఓ సుశీల, మండల డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, మెడికల్ ఆఫీసర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# ధ్యాన్ చంద్ జీవితాన్ని ప్రతి క్రీడాకారుడు స్ఫూర్తిగా తీసుకోవాలి

## క్రీడా - యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి:

## క్రీడా దినోత్సవం సందర్భంగా పలువురికి నగదు పురస్కారాలు

**హైదరాబాద్: ఆగష్టు 30,( అక్షర కలం ):**

భారత క్రీడలకు చిరస్థాయిగా ప్రేరణ నిచ్చిన మహానీయుడు ధ్యాన్ చంద్ అని, ఆయన స్ఫూర్తితో క్రీడా సమాజం ముందుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ, తన అద్భుతమైన క్రీడా ప్రతిభతో వరుసగా మూడు ఒలంపిక్స్ గోల్డ్ మెడల్ సాధించిన ధ్యాన్ చంద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి క్రీడాకారుడు ఒలంపిక్స్ మెడల్స్ లక్ష్యంగా ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్న ప్రోత్సాహాన్ని అందుకొని తెలంగాణలో ఒలంపిక్స్ క్రీడలు నిర్వహించడమే కాదు, ఒలంపిక్స్ పతాకలు సాధించడంలో కూడా తెలంగాణ క్రీడాకారులు ముందుండాలని మంత్రి అన్నారు. నూతన క్రీడా విధానం ఇస్తున్న ప్రోత్సాహంతో క్రీడాకారులు తమ ప్రతిభను చాటి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని ఆయన కోరారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజులపాటు,అత్యంత ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించి క్రీడా స్ఫూర్తిని చాటుతున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయని అన్నారు. ఒక ఏడాది కాలంలోనే అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహించి క్రీడా విధానం ప్రకటించి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ను క్రీడా ప్రముఖులు ప్రశంసిస్తున్నారని ఆయన తెలిపారు.





మరిన్ని క్రీడా కార్యక్రమాలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ క్రీడాల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, మాట్లాడుతూ, ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే వినూత్నమైన విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, హైదరాబాద్ నగరంలోనే కాకుండా అన్ని జిల్లా కేంద్రాల్లో క్రీడా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.

నగదు పురస్కారాలు అందజేత జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఇటీవల వివిధ క్రీడాంశాల్లో పత కాలు సాధించిన క్రీడాకారులకు నగదు పురస్కారాలతో సన్మానం చేశారు. 41 మంది క్రీడాకారులకు ఒక కోటి 29 లక్షల వరకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు వరల్డ్ ఆర్చరీ అండర్- 21 బంగారు పతకం సాధించిన చికితా తానిపర్తి కి ఐదు లక్షల నగదు పురస్కారాన్ని, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని శృతికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని షూటింగ్ క్రీడాకారిని ఇషా సింగ్ కు నాలుగు లక్షల నగదు పురస్కారాన్ని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని తుడి శ్రీ చందనకు 5 లక్షల నగదు పురస్కారాన్ని ఇండియన్ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కు 5 లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని, జూలై 20 25 సౌత్ కొరియా జీ చైన్ లో జరిగిన 20వ ఆసియన్ రోలర్ స్కేటింగ్ సీనియర్ ఛాంపియన్ షిప్ లో పత కాలు సాధించిన తేజేష్, కాంతి శ్రీ, శ్రియా మురళి,ఎండూరు ఆకాంక్ష, చలంచర్ల జోహిత్, జియా జయేష్ పటేల్, రక్షిత్ మురళి ఎండూరు సంచిత చౌదరి, ప్రతీక్ లకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాలను అందజేశారు. జూనియర్ ఓల్డ్ కెన్యాలో జరిగిన జూనియర్ వరల్డ్ రోల్ బాల్ పోటీలో నెగ్గిన ఎం శ్రీశాంకు 5 లక్షల రూపాయలు రూరల్ స్కేటింగ్ లో మాకన్ సౌరవ్ సింగ్, ఆర్ కావ్య శ్రీలకు నాలుగు లక్షల రూపాయల చొప్పున నగదు పురస్కారాలను మోక్షిత్ రామ్ రెడ్డికి 2 లక్ష రూపాయల నగదు, పురస్కారాన్ని, ఉమెన్స్ సాఫ్ట్ బాల్ ఆసియా కప్ లో పాల్గొన్న ప్రవల్లికకు రెండు లక్షల రూపాయలు, రోలర్ స్కేటింగ్ క్రీడాకారిని నయన శ్రీ కి 75 వేల పురస్కారం షూటింగ్ క్రీడాకారుడు లీలా ప్రసాద్ రాజుకు 75 వేల రూపాయల నగదు పురస్కారం షూటింగ్ క్రీడాకారిని కర్ణికకు 50 వేల నగదు పురస్కారం చెస్ క్రీడాకారులు శివంశికకు 50 వేల నగదు పురస్కారం, అంద చెస్ క్రీడాకారుడు ఆకాశకు 75 వేల నగదు పురస్కారం అందజేశారు.

పారా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు

ఈ జాతీయ క్రీడల్లో పారా క్రీడాకారులకు కూడా పెద్ద ఎత్తున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. పారా టైక్వాండో క్రీడాకారుడు గౌతమ్ యాదవ్ కు 5 లక్షల నగదు పురస్కారాన్ని పారాత్రోబాల్ క్రీడాకారిని భాగ్యకు రెండు లక్షల నగదు పురస్కారాన్ని పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి విజయ దీపికకు 75 వేల నగదు పురస్కారాన్ని, పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారుని కి 50 వేల నగదు పురస్కారాన్ని, పారా టైక్వాండో క్రీడాకారుడు కే శివకు నాలుగు లక్షల నగదు పురస్కారాన్ని పారా అథ్లెటిక్స్ క్రీడాకారిణి లోకేశ్వరికి మూడు లక్షల నగదు పురస్కారాన్ని పారా టైక్వాండో క్రీడాకారిణి కృష్ణవేణికి 3 లక్షల నగదు పురస్కారాన్ని, టైక్వాండో క్రీడాకారుడు ఎం లింగప్పకు 25 వేల నగదు పురస్కారాన్ని, పారా కరాటే క్రీడాకారుడు సాయి ప్రభాత్ కు 75 వేల నగదు పురస్కారాన్ని మంత్రి చేతుల మీదుగా అందజేశారు

**గురు వందనం ప్రారంభం**

క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న కోచులకు ఆపదలో ఆపన్న హస్తం అందించాలన్న ఉద్దేశంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన గురు వందనం బీమా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా ఇటీవల వివిధ పథకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దిన పలువురు కోచులను ఈ సందర్భంగా సన్మానించారు. పి రామకృష్ణ కయా కింగ్ కానోయింగ్ కోచ్,ఎం ప్రవీణ్ కుమార్ పవర్ లిఫ్టింగ్ కోచ్ నితేష్వరి దేవి కోచ్, రవికుమార్ హ్యాండ్ బాల్ కోచ్,ఖదీర్ రోలర్ ఐస్ కేటింగ్ కోచ్, ఎం శ్రీనివాస్ అథ్లెటిక్ కోచ్, స్కేటింగ్ కోచ్ అర్జున అవార్డు గ్రహీత అనుప్ కుమార్ యామ లను ఈ సందర్భంగా సన్మానించారు. అదేవిధంగా స్పోర్ట్స్ అథారిటీ అధికారులను సిబ్బంది పలువురుని ఈ సందర్భంగా సన్మానించారు. వివిధ క్రీడా కార్యక్రమాల్లో స్పోర్ట్స్ అథారిటీ సమన్వయం ఆకారం అందజేసిన ఫ్యూచర్ ఒలంపియన్స్ సంస్థకు హైదరాబాద్ రన్నర్స్ కు సెలబ్రేషన్ మేకర్స్ సంస్థ ప్రతినిధులను క్రీడా శాఖ మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోని బాలాదేవి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి,కోశాధికారి సతీష్ గౌడ్ వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు కోచులు సిబ్బంది క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# “క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు

## ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొనండి”

## డి.ఎస్.పి శివరామిరెడ్డి పిలుపు



**నల్లగొండ, అక్షర కలం/ ప్రతినిధి :**

నల్లగొండ డి.ఎస్.పి శివరామిరెడ్డి గారు సమాజంలో ప్రతి పౌరుడు శారీరక దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యం కొరకు ఆటలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన రన్నింగ్ పోటీల విజేతలకు ఆయన తన కార్యాలయంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శివరామిరెడ్డి మాట్లాడుతూ:“శారీరక శ్రమనే ఆరోగ్యానికి మూలం. ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి” అని అన్నారు. జిల్లా క్రీడలు యువజన శాఖ ద్వారా జరుగుతున్న పోటీలు అభినందనీయమని తెలిపారు. జిల్లా కేంద్రంలోని అవుట్‌డోర్, ఇండోర్ స్టేడియాలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటంతో అందరూ వాటిని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా క్రీడల అధికారి ఎం.డి. యాకూబ్ అలీ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల పోటీలకు సిద్ధం చేస్తామని తెలిపారు.

# ఘనంగా సంగారెడ్డి నాలుగో తరగతి సిబ్బంది పదవి విరమణ కార్యక్రమం

అక్షరకలం, సంగారెడ్డి ప్రతినిధి : సంగారెడ్డి నాలుగో తరగతి సిబ్బంది పదవి విరమణ పొందిన వారికి ఘనంగా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో శనివారం పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. దుర్గయ్య ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్, కే సత్యనారాయణ చీఫ్ ప్లానింగ్ ఆఫీస్, ఆనంద్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సభ్యులు పదవి విరమణ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి జిల్లా అధ్యక్షుడు షరీఫ్, సెక్రెటరీ నాగరాజు, అసోసియేషన్ ప్రెసిడెంట్ పి అశోక్, టౌన్ అధ్యక్షుడు పండరి, ట్రెజరర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



# పదవీవిరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్లగొండ,అక్షర కలం/ ప్రతినిధి :**

జిల్లా పోలీసు శాఖలో దాదాపు 37 సంవత్సరాల పాటు పని చేస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ యం.డి జాఫర్, హెడ్ కానిస్టేబుల్ ఎస్.బక్కయ్యలను జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి గారు ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీ యొక్క సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. పదవి విరమణ పొందిన



అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఏలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. అనంతరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. అనంతరం గత సంవత్సరం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ గుండె పోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ మోహన్ గార్ల సతీమణి స్వాతి గార్లకు చేయూత ద్వారా రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా యస్.పి గారు పరామర్శించి, మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



# భద్రాద్రి దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టిన దామోదర్ రావు



అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్య నిర్వహణ అధికారిగా డిప్యూటీ కలెక్టర్ కే దామోదర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఈవో వోదాలో మొదట దేవస్థానం వద్దకు చేరుకున్న దామోదర్ రావుకు దేవస్థానం యంత్రాంగం సాంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు రామయ్యనుదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈవోగా మొదటి సంతకం అన్నదానం పద్దు కింద ఫిక్స్ డిపాజిట్ నిమిత్తం డెభై ఐదు లక్షలు ఫైల్ మీద తొలి సంతకం చేశారు ఇటీవల భద్రాచలం ఆర్డీవో గా బాధ్యతలు నిర్వహించిన దామోదర్ రావును ప్రభుత్వం దేవదాయశాఖకు కేటాయించగా ఆర్డీవోగా రిలువై దేవదాయ శాఖలో రిపోర్ట్ చేశారు నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామానికి ఈయన డిప్యూటీ తాసిల్దారిగా విధులు నిర్వహించి డిప్యూటీ కలెక్టర్ పదోన్నతి పొందారు రెండువేల ఇరవై నాలుగు న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో భద్రాచలం ఆర్డీవో బాధ్యతలు చేపట్టారు అయితే భద్రాచలం సబ్ కలెక్టర్గా మృణాలు శ్రేష్టను నియమించగా ఆగస్టు నాలుగున దామోదర్ రావు ఆర్డీవో బాధ్యతల నుంచి రిలువై దేవాదాయ శాఖలో రిపోర్ట్ చేయగా భద్రాద్రి, సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాణా అధికారిగా నియమితులయ్యారు కాగా ఇప్పటివరకు కార్యనిర్మాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎల్ రమాదేవి వేములవాడ దేవస్థానం కు బదిలీ అయ్యారు.

# తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారి అధ్యక్షతన , తన ఛాంబర్ లో బిజినెస్ అడ్వైసరి కమిటీ సమావేశం జరిగింది.



హైదరాబాద్,అక్షర కలం/ ప్రతినిధి:

ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనా చారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు . తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి...మున్సిపల్ కమీషనర్ వేణు..

నాగార్జునసాగర్, అక్షర కలం / ప్రతినిధి:



నాగార్జునసాగర్ కృష్ణా నది తీరంలో ముమ్మరంగా సాగుతున్న గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు. గణేష్ నిమజ్జనం సందర్భంగా నాగార్జునసాగర్ లో నిమజ్జనం చేయడానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు నందికొండ మున్సిపల్ కమిషనర్ వేణు తెలిపారు. సాగర్ చుట్టుపక్క ప్రాంతలే కాకుండా నల్గొండ , హైదరాబాద్ నుండి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున నిమజ్జనం కార్యక్రమాన్ని దయ్యాల గండి పుష్కర ఘాటు వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సాగర్ జలాశయం నిండుకుండల ఉండడంతో అన్ని గేట్లు తెరిచి నీటి దిగువకు విడుదల చేస్తున్నందున డ్యాం పైకి గాని నూతన వంతెన పై నుండి కానీ నిమజ్జనం చేయుటకు అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దండు శ్రీనివాస్ , మున్సిపల్ అధికారులు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ విశ్రాంతి భవన్లో నల్లగొండ పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి గోలి సైదులు ఆధ్వర్యంలో సమావేశం .....

నల్లగొండ అక్షర కలం/ ప్రతినిధి :

. ఈ సమావేశంలో తను మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా రూపొందించి ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నీ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కోరారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 28 న సంబంధిత ఎంపీడీవోల ద్వారా మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని, ఈ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలపై రాజకీయ పార్టీలు అభ్యంతరాలను ఈ నెల 28 నుండి 30 వరకు సమర్పించవచ్చని, వచ్చిన అభ్యంతరాలను ఈనెల 31న పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని, తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 2న ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నల్గొండ జిల్లాలో 869 గ్రామ పంచాయతీలు ఉండగా, 7494 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 10 లక్షల 73,506 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 600 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైతే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అధికారం ఉంటుంలీ. ముసాయిదా ఓటరు జాబితా కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందుగానే అందించాలని, డబుల్ ఓటర్లను తొలగించాలని, ఏ వార్డులోని ఓటర్లు అదే వార్డులో ఉండేలా చూడాలని, ఒక ఇల్లు ఒకే వార్డులో వచ్చేలా చూడాలని, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారిగా వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, అభ్యంతరాల సమర్పణకు తేదీ పొడిగించాలని, దీర్ఘకాలంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులను మార్చాలని కోరారు....ఒక సంవత్సరం నుంచి వరుస ఘటనలు చోటుచేసుకుంటున్న గాని ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు సాగర్ రోడ్ లో 64 మంది కార్యదర్శులు విధులకు డుమ్మా కుట్టి క్రికెట్ ఆడితే ఎటువంటి చర్యలు లేవు / విధులు విస్మరించి అరకులో ఆరుగురు పంచాయతీ కార్యదర్శులు మనల్ని ఎవరు ఏం చేయలేరు అనే ధైర్యంతో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ వ వదిలిపెట్టి సముద్ర అందాలలో తేలిపోయారు దీనిపై ఎటువంటి చర్యలు లేవు లోకల్ బాడీ స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఓటర్ లిస్టు తారుమారు చేశారన్న ఆరోపణలు గుప్పుమన్న గాని ఇటువంటి చర్యలు లేవు పంచాయతీ కార్యదర్శులు ఓటర్ లిస్టు చేయకుండా అదే గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ గాని గ్రామపంచాయతీ కారోబార్ గాని



అప్పుజెప్పుడం జరిగింది వాళ్లు వాళ్లకు నచ్చినట్టు రాజకీయ నాయకుల ఇంట్లో యదేచ్చగా ఓటర్ జాబితాలో కొట్టారు ల్యాప్టాప్ లో/ ఫేక్ అటెండెన్స్ పై స్టేట్ లకు ఒక కుదుపు కుదిపితే నల్లగొండ జిల్లాలో 69 కి మందికి శోకాసిచ్చారు ఇప్పటివరకు దానిపై ఎటువంటి చర్యలు లేవు బదిలీలు కూడా మ్యూచువల్ పేరు చెప్పి జిల్లాలో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని పనులు చక్కబెడుతున్నారు జిల్లా అధికారులు జిల్లాలో ఎన్ని వరుస ఘటనలు జరుగుతున్నా కానీ జిల్లా పంచాయతీ అధికారి కానీ జిల్లా పాలనాధికారి గాని ఇటువంటి చర్యలు తీసుకోకుండా ఉంటున్నారు ఇదే అదురుగా కార్యదర్శిలు ఇందిరమ్మ ఇళ్లలో పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో గుప్పు మంటున్నది అయినా గాని ఎటువంటి చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థ కనీసం దీనిపై దృష్టి పెడుతుందో లేదో చూడాలి..ఒక సంవత్సరం నుంచి వరుస ఘటనలు చోటుచేసుకుంటున్న గాని ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు సాగర్ రోడ్ లో 64 మంది కార్యదర్శులు విధులకు డుమ్మా కుట్టి క్రికెట్ ఆడితే ఎటువంటి చర్యలు లేవు / విధులు విస్మరించి అరకులో ఆరుగురు పంచాయతీ కార్యదర్శులు మనల్ని ఎవరు ఏం చేయలేరు అనే ధైర్యంతో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ వ వదిలిపెట్టి సముద్ర అందాలలో తేలిపోయారు దీనిపై ఎటువంటి చర్యలు లేవు లోకల్ బాడీ స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఓటర్ లిస్టు తారుమారు చేశారన్న ఆరోపణలు గుప్పుమన్న గాని ఇటువంటి చర్యలు లేవు పంచాయతీ కార్యదర్శులు ఓటర్ లిస్టు చేయకుండా అదే గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ గాని గ్రామపంచాయతీ కారోబార్ గాని అప్పుజెప్పుడం జరిగింది వాళ్లు వాళ్లకు నచ్చినట్టు రాజకీయ నాయకుల ఇంట్లో యదేచ్చగా ఓటర్ జాబితాలో కొట్టారు ల్యాప్టాప్ లో/ ఫేక్ అటెండెన్స్ పై స్టేట్ లకు ఒక కుదుపు కుదిపితే నల్లగొండ జిల్లాలో 69 కి మందికి శోకాసిచ్చారు ఇప్పటివరకు దానిపై ఎటువంటి చర్యలు లేవు బదిలీలు కూడా మ్యూచువల్ పేరు చెప్పి జిల్లాలో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని పనులు చక్కబెడుతున్నారు జిల్లా అధికారులు జిల్లాలో ఎన్ని వరుస ఘటనలు జరుగుతున్నా కానీ జిల్లా పంచాయతీ అధికారి కానీ జిల్లా పాలనాధికారి గాని ఇటువంటి చర్యలు తీసుకోకుండా ఉంటున్నారు ఇదే అదురుగా కార్యదర్శిలు ఇందిరమ్మ ఇళ్లలో పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో గుప్పు మంటున్నది అయినా గాని ఎటువంటి చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థ కనీసం దీనిపై దృష్టి పెడుతుందో లేదో చూడాలి...కొంతమంది పంచాయతీ కార్యదర్శులు సంఘాల నాయకులను పేరు చెప్పుకుంటూ కింది సాయి సిబ్బంది దగ్గర పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి నీకింత నాకింతని బ్రోకర్ల అవతారం ఎత్తారు పని కాకుంటే వాళ్లు డబ్బులు రిటన్ అడిగితే భయభ్రాంతులకు గురి చేస్తున్నారు దాట వేసుకుంటూ..నల్గొండ కట్టంగూర్ నియోజకవర్గం లో పెద్ద ఎత్తున ఉన్నారు ఊరు పక్కనే ఉద్యోగం చేసుకుంటూ వాళ్ళ కను సైగల్లో రాజకీయాలు శాసిస్తున్నారు..వెనకబడిన దేవరకొండ డివిజన్లో సంవత్సరాల తరబడి బదిలీ కీ నోచుకోక చాలా మంది అక్కడే కాలం వెల్లదీస్తున్నారు...2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సొంత మండలంలో ఉద్యోగం చేయకూడదు మూడు సంవత్సరాలు దాటినా కానీ చేయకూడదు వేరే మండలాలకు బదిలీ చేయాలి కానీ వాళ్లకు ఉన్న రాజకీయ పలుకుబడితో అక్కడే తిష్ట వేసి కొనసాగుతున్నారు తెదేచ్ఛగా ఓటర్ జాబితాలను తారుమారు చేస్తున్నారు...పెద్ద ఎత్తున ఓటర్లని కాంగ్రెస్ నాయకులకు నచ్చినట్టు వార్డులోకి షిఫ్ట్ చేస్తున్నారు...తప్పుల తడకగా పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా ...చనిపోయిన వారి పేర్లు, ఓపెన్ ప్లాట్ల సర్వే నెంబర్ల చిరునామాలతో పలు ఓట్లు ....గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో విడుదల చేసిన ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉండడంతో అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు, క్షేత్రస్థాయి నాయకులు..ఒకే ఇంటి నెంబర్ మీద 15 మందికి ఓట్లు కల్పించడం, ఒక ఫామ్ హౌసులో పని చేసేవాళ్ల పేరిట 80 ఓట్లు కలిగిన ఓటరు జాబితా చూసి షాకైన ప్రజలు...కొన్ని చోట్ల చనిపోయిన వారి పేర్లు, మరికొన్ని చోట్ల వివాహమై అత్తగారింటికి వెళ్లిన మహిళల ఓట్లు ఉండడం కూడా గమనార్హం..ఇప్పటికైనా తప్పులు లేని ఓటరు జాబితాను విడుదల చేయాలని ఈసీని 9 రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నన్నాయి..ఈ కార్యక్రమంలో తెలగమల్ల యాదగిరి, బోకర్ విజయ్ కుమార్, గాలి రవి కిషన్, కూన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను తయారు

## చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మధుయాష్కి గౌడ్

## అద్వెంచర్ క్రీడాకారులకు అవార్డుల ప్రధానం

హైదరాబాద్: ఆగస్టు 30,( అక్షర కలం):





గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు.మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను హయత్ నగర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధుయాష్కీ గౌడ్మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధిక నిధులు ఖర్చు పెడుతుందని వివరించారు. గత బి ఆర్ ఎస్ పాలనలో క్రీడలు, క్రీడాకారులను నిర్లక్ష్యానికి గురి చేశారని పేర్కొన్నారు. ఎవరెస్ట్ ఎక్కిన యువకుడు తుకారాంకు గత ప్రభుత్వం ప్రోత్సాహంకం ఇవ్వకుండా అవమానం చేసిందని, అతను ఆత్మహత్యాయత్నాన్ని కూడా ప్రయత్నించడం బాధాకరమన్నారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడాకారులకు అన్యాయం జరగదు అన్నారు. అడ్వెంచర్ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేలా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. యువతను క్రీడలను వైపు మళ్లించడం ద్వారా .. మత్తు పానీయాలు లాంటి చెడు వ్యసనాలకు దూరం చేయవచ్చునని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం క్రీడా కేంద్రాల పేర్లు మార్చింది తప్ప నిధులను కేటాయించలేదని పేర్కొన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ తో కలిసి గ్రామీణ స్థాయిలో స్పోర్ట్స్ స్టేడియాలు, క్రీడా పరికరాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడ్వెంచర్ క్రీడలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులను ప్రధానం చేసి అభినందించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ టి. ఐజయ్య, అబ్దుల్లాపూర్మెట్ ఎంపీడీవో శ్రీవాణి, అడ్వెంచర్ క్లబ్ ఆఫ్ తెలంగాణ సెక్రెటరీ రంగారావు, మేరా యువ భారత్ జిల్లా అకౌంట్ ఆఫీసర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తుల స్వీకరణ...

అక్షర కలం / ప్రతినిధి :

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కొరకు అర్హులైన వాళ్లు దరఖాస్తు చేసుకోవలనీ మున్సిపల్ కమిషనర్ తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన కింద అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా ఇంటి యజమానీ ఎవరైనా 01- 04- 2017 తర్వాత మరణించినట్లయితే వారికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు , మరణించిన వ్యక్తికి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు ఉండాలని , వార్షిక ఆదాయం 60,000 మించకుండా ఉండాలని , మరణించిన వ్యక్తి మరణ ధ్రువీకరణ పత్రం , ఆధార్ కార్డు రేషన్ కార్డు ఉండాలని వివరాల కొరకు తాసిల్దార్ కార్యాలయం లేదా నందికొండ మున్సిపాలిటీలో సంప్రదించగలరని తెలిపారు.



# సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం

నల్లగొండ అక్షర కలం/ ప్రతినిధి:



లేటు శ్రీమతి సుక్క దీవనమ్మ గారి మరణించి 14 సంవత్సరాలైనా ఆమె జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ 320 ఈ గవర్నర్ రేపాల మదన్ మోహన్ అన్నారు. శనివారం మదర్ తెరిసా హోమ్ లో లేటు శ్రీమతి సుక్క దీవెనమ్మ గారి 14వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనవరాలు కుమారి నిషిత సుమాంజలి సేవా కార్యక్రమాలు చేయడం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిస్ జోన్ చైర్ పర్సన్ పసలపూడి ఝాన్సీ రాణి అందరిని ప్రోత్సహించి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ అన్ని ప్రీతి, మదర్ తెరిస్సా హోమ్ సిస్టర్స్ పాల్గొన్నారు



# నందికొండ మున్సిపాలిటీలో వీధి కుక్కల పట్టివేత...



నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో హిల్ కాలనీలో శనివారం నాడు వీధి కుక్కలను పట్టే కార్యక్రమం చేపట్టారు. నందికొండ మున్సిపాలిటీలో వీధి కుక్కల బెడద రోజు రోజుకి పెరుగుతుంది. కుక్క కాటికి చెప్పు దెబ్బ అనే రోజులు పోయి కుక్కకాటుకు రేబిస్ వ్యాధికి గురి కావడం జరుగుతుంది. ఏ గల్లీలో చూసిన..ఏ రోడ్డు మీద చూసిన గుంపులు గుంపుల కుక్కలు తిరగడంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. చిన్నారి హారిక కుక్కకాటు కారణంగా గత రెండు సంవత్సరాల నుండి రేబిస్ వ్యాధితో మంచానికే పరిమితమై జీవచ్ఛవంలా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఇది కుక్కలను నామమాత్రంగా పట్టకుండా పూర్తిస్థాయిలో వీధి కుక్కలను పట్టే ప్రయత్నం చేయాలని , మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 250 వీధి కుక్కలు ఉన్నట్లు ఇంతకుముందు సర్వే చేశారని , వీధి కుక్కలను పట్టే ఏజెన్సీ తో మాట్లాడి పూర్తిస్థాయిలో వీధి కుక్కలను పట్టుకోవాలని నందికొండ ప్రజలు కోరుతున్నారు.

# ఓటర్ల జాబితా పై అభ్యంతరం తెలియజేసిన సిపిఎం

### గ్రామపంచాయతీ ఈవోకు రిప్రజెంటేషన్ అందజేత



అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి

భద్రాచలం గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా పై సిపిఎం అభ్యంతరం తెలియజేస్తూ గ్రామపంచాయతీ ఈవోకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈరోజు గ్రామపంచాయతీ కార్యాలయము నందు రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పరిచి ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలని ఎంపీడీవో నారాయణ ఈవో శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాను పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి,పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ ఇరవై వ వార్డు ఓటర్ల జాబితాలో అవార్డులోని ఓటర్లతో పాటు గ్రామపంచాయతీ పరిధిలో కొత్తగా చేరిన ఓట్లు అన్నింటిని ఇరవైవ వార్డులో చేర్చడం వల్ల తీవ్ర గందరగోళం నెలకొనే అవకాశం ఉందని ఏ వార్డులో చేరిన కొత్త ఓట్లను అవార్డులోనే పొందుపరచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వ్రాతపూర్వకంగా తెలియజేసిన అభ్యంతరాన్ని పరిగణలోకి తీసుకొని ఓటర్ల జాబితాలో సరిచేయాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,ఎం నాగరాజు, డి కనక శ్రీ, జోన్ కన్వీనర్ డి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ను కాపాడుకుందాం... మండల పరిషత్ అభివృద్ధి అధికారి

అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి

భద్రాచలం పట్టణంలో గల యం.పి.పి.ఎస్,ఏ.యం.సి .కాలనీ పాఠశాల గత నాలుగేళ్లుగా మూతపడిన పాఠశాలను నేడు జిల్లా ఉన్నతాధికారుల యొక్క ఆదేశానుసారం మండల విద్యాశాఖ అధికారి టి.రమ ఆధ్వర్యంలో ఈరోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి



నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి వారి చేతుల మీదుగా పునః ప్రారంభించడం జరిగింది. ప్రారంభ సమావేశంలో యం.పి.డి.ఓ.మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ను కాపాడుకోవాలని గుణాత్మక విద్యను బోధించే ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉంటారని వారి సేవలు వినియోగించుకోవడం ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి టి.రమ మాట్లాడుతూ ఏఎంసీ కాలనీలోని పాఠశాలకు పూర్వ వైభవం తేవడానికి మండల విద్యాశాఖ నుంచి కృషి చేస్తామని జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యార్థులకు కావలసిన కనీస అవసరాలను ఏర్పాటు చేశామని మరియు ఇంకనూ కావలసిన వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు, కాలనీవాసుల సహకారము మరియు భాగస్వామ్యంతో పాఠశాల ని అభివృద్ధి పరచాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల నర్సారెడ్డి మాట్లాడుతూ పాఠశాల పునః ప్రారంభానికి కృషిచేసి సహకరించిన మండల విద్యాశాఖ అధికారి టి.రమ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి కాలనీవాసులు సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో యస్.ఎన్.యం కొర్రాజుల కుట్ట కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్ వెంకటేశ్వర్లు , ప్రజా సంఘాల నాయకులు అల్లాడి పౌల్ రాజు జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్వాతి, ఆశాలత, సి.ఆర్. పి.రామకృష్ణ, కాలనీవాసులు సత్యవతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ జిల్లాలో బత్తాయి పంటను కాపాడేందుకు ప్రభుత్వానికి సూచనలు

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి





నల్లగొండ అక్షర కలం/ ప్రతినిధి :

కమిషన్ రెండు రోజుల నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో బత్తాయి రైతులు ,ఉద్యాన శాఖ అధికారులు,శాస్త్ర వేత్తలతో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ,సూచనలు, సలహాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమిషన్ పర్యటనలో భాగంగా నల్గొండ జిల్లాలో నిడమనూరు మండలంలోని కొన్ని గ్రామాలలో బత్తాయి తోటలను పరిశీలించడమే కాకుండా, రైతులతో మాట్లాడడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న బత్తాయి మార్కెట్ ను సందర్శించి రైతులు, సమస్యలు,అభిప్రాయాలను తెలుసుకొన్నట్లు చెప్పారు. బత్తాయి రైతుల సమస్యలను , అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్రమైన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. భవిష్యత్తులో బత్తాయి పంటను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని చెప్పారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, ముఖ్యంగా మార్కెట్లో మధ్య దళారీలు వ్యవస్థ, సౌకర్యాలు లేకపోవడం ,నిర్వహణ లోపం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. బత్తాయి మార్కెట్లో అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మార్కెటింగ్ శాఖపై ఉందని ,రైతులు మార్కెట్ కు పంటను తీసుకొచ్చే విధంగా చూడాల్సిన అవసరం ఉందని ,పక్కనే ప్రైవేట్ మార్కెట్ నిర్వహించడం జరుగుతున్నదని, ప్రయివేట్ మార్కెట్ ను ప్రభుత్వ మార్కెట్ తో అనుసంధానం చేయాలని, నల్గొండలో బత్తాయి మార్కెట్ రైతులకు దగ్గరగా ఉండడమే కాకుండా, నమ్మకంగా ఉంటుందని ,ఈ మార్కెట్ ను ఇలాగే కొనసాగించాలని అన్నారు. హైదరాబాదు లాంటి దూర ప్రాంతానికి బత్తాయిని తీసుకువెళ్లడం రవాణా ఖర్చులతో పాటు, రైతులకు ఇబ్బంది కరంగా ఉంటుందని అన్నారు. సాంప్రదాయ పంటగా ఉన్న బత్తాయి పంటను నిర్లక్ష్యం చేస్తే రాబోయే కాలంలో నల్గొండ జిల్లాలో బత్తాయి పంట కనబడకుండా పోతుందని, అందువల్ల రైతులు సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రైతు ఉత్పత్తి సంఘాలుగా ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని చెప్పారు.జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏ రకంగా బత్తాయి మార్కెట్ ను కాపాడవచ్చో ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని , బత్తాయి పండించే క్షేత్రాలకు వెళ్లి పరిశీలించి ఒక నివేదిక సమర్పించాలని సూచించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని ప్రభుత్వం వీరికి సహకరించి ధ్రువీకరణ వ్యవస్థ ఏర్పాటు చేస్తే అటు వినియోగదారునికి, ఇటు రైతులకు బాగుంటుందని సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆదేశాల మేరకు బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఒక




నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని, బత్తాయి రైతులకు లాభం చేకూర్చే విధంగా శాస్త్రీయమైన పద్ధతిలో ఒక ప్రణాళికను రూపొందిస్తామని, బత్తాయి రైతుల సూచన మేరకు బత్తాయిని పాఠశాలలు, హాస్టల్స్ కు పంపిణీ చేసే విషయమై ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటలకు సంబంధించి ప్రత్యేకంగా క్లస్టర్ ఏర్పాటు చేయాలని, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లను నియమించాలని జిల్లా కలెక్టర్ కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. భూవిధాల పరిష్కారంలో భాగంగా సాదా బైనామాల సమస్యలపై స్థానిక సమస్యలపై పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. కొండమల్లేపల్లి లో ఉన్న ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.కమిషన్ సభ్యులు భూమి సునీల్ మాట్లాడుతూ బత్తాయి రైతులను కాపాడేందుకు రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటు, ఆర్థిక చేయూతను అందిస్తే బాగుంటుందని అన్నారు.మరో సభ్యురాలు భవాని మాట్లాడుతూ బత్తాయి పంటను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రైతులు ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రైవేట్ పరంగా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై ఆలోచించాలని చెప్పారు.మరో సభ్యులు వెంకన్న యాదవ్ మాట్లాడుతూ బత్తాయి నర్సరీలను ప్రభుత్వ ఆధ్వర్యంలో బలోపేతం చేయాలని, కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన క్షేత్రంలో సిబ్బందిని పెంచి పటిష్టం చేయాలని, చీడపీడలపై నిష్ణాతులను పిలిపించి అధ్యయనం చేయించాలని అన్నారు.మరో సభ్యుడు కేవీయన్ రెడ్డి మాట్లాడుతూ మల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని పటిష్టం చేసే విధంగా ప్రభుత్వానికి సూచనలు చేస్తామని , బత్తాయి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని చెప్పారు . డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ బత్తాయి మొక్కల లోపం వల్ల ఎక్కువ మంది రైతులు నష్టపోతున్నట్టు తాము గుర్తించామని,అలాగే చీడ పీడలు, వారి విపరీతంగా పెరిగిపోవడం వంటి కారణాలను గుర్తించామన్నారు. కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు ఎదుర్కొంటున్న చీడపీడల సమస్యను దూరం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశానికి హాజరైన బత్తాయి రైతులు ,రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు నంద్యాల నరసింహారెడ్డి, రాంరెడ్డి, కర్నాటి లింగారెడ్డి ,నూకల వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, అంజిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, జంగం రాజు ,సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ నల్గొండలో బత్తాయి మార్కెట్ ను కాపాడాలని,మధ్య దళారి వ్యవస్థను నిర్మూలించాలని,సిప్రెస్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ,బత్తాయి పంటను స్థానికంగానే అమ్మేలా చూడాలనే,ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు, ఆసుపత్రులకు బత్తాయిని ప్రభుత్వపరంగా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, బత్తాయి పండించే రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ సౌకర్యాలు కల్పించాలని, బత్తాయికి మార్కెట్ సౌకర్యాలు కల్పించాలని ,ప్రభుత్వ ఆధ్వర్యంలో మంచి నర్సరీల ఏర్పాటుచేసి నాణ్యమైన మొక్కలు సరఫరా చేయాలని, ఇప్పటి వరకు బత్తాయి పంటలు వేసిన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, బత్తాయి రైతులను ఉపాధి హామీకిఅనుసంధానం చేయాలని,బట్టయిలో రసాయన ఎరువులు వాడకుండా బయో మందులు వాడే విధంగా చేయాలని, ఉద్యాన శాఖ ద్వారా బత్తాయి పంటలు పండించే రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇచ్చే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, బత్తాయి పంటకు మద్దతు ధర కల్పించాలని, నల్గొండలో బత్తాయి ఫెస్టివల్ నిర్వహించాలని, ఇతర ప్రాంతాల మార్కెట్ లతో అనుసంధానం చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ జె డి బాబు మాట్లాడారు.అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్ ,రాష్ట్ర జిల్లా ఉద్యాన శాఖ ఉపసంచాలకులు సుభాషిని, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, వ్యవసాయ కమిషన్ ఓ ఎస్ డి గోపాల్ ,ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను వెంటనే అప్పగించాలి





### ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు

### జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలించిన జర్నలిస్టుల బృందం


అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం, జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల ఇళ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అప్పగించాలని, క్యాబినెట్ ఆమోదం పొంది, జీవో జారీ చేసి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంతవరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేకపోవడం బాధాకరమని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం లోని ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని ఎన్ఎస్ పి కాల్వకట్టపై జర్నలిస్టులకు 23.02 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల ఆస్థలంలోని కొంత భాగంలో అధికారులు ఫెన్సింగ్ చేసి మొక్కలను నాటారు. కొందరు అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా విలువైన గ్రావెల్స్ ను తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టుల బృందం శనివారం జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను పరిశీలించారు.అనేక అడ్డంకులు సృష్టిస్తూ జర్నలిస్టుల స్థలాలను సైతం ఇతరులకు కట్టబెట్టే వ్యవహారాన్ని తక్షణమే విరమించుకోవాలని, కాలయాపన చేయకుండా స్థానిక సంస్థలు ఎన్నికల కంటే ముందే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలను అప్పగించాలని రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి జర్నలిస్టులు అంతా ఐక్యంగా కలిసి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సాక్షి సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, నమస్తే తెలంగాణ సబ్ ఎడిటర్లు సముద్రాల శ్రీధర్, ఎస్ కే జానీ, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, జర్నలిస్టు నేతలు పి. పానకాలరావు, ఉల్లోజు రమేష్, వెంకటరెడ్డి, ఐ న్యూస్ బ్యూరో కే .నాగేశ్వరరావు, మోహన్, గోవింద్, అప్పారావు, ఎస్ డి యాదగిరి, రోజా, ప్రైమ్ 9 సాయి, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.



# నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి.....





అక్షర కలం /ప్రతినిధి

నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మునుగోడు మండల కేంద్రంలో మండల కేంద్రంలో ఉన్న సమస్యల వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలను నెరవేరుకపోవటం వలన పింఛన్లు గాని రైతులకు ఇచ్చిన హామీలుగానే వెంటనే అమలు పరచాలనిఈరోజు మునుగోడు మండల కేంద్రంలో. స్థానిక తహసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది.

# యువకుడిని కాపాడిన రామన్నపేట పోలీసులు, ఎస్. డి. ఆర్ .ఎఫ్ సిబ్బంది

రామన్నపేట : అక్షర కలం (ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోనీ లక్ష్మాపురం ముసి వాగు యువకుడు చిక్కుకున్నాడు. రామన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .లక్ష్మాపురం గ్రామానికి చెందిన కానుకుంట్ల మత్యగిరి (24) అనే యువకుడు, , ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. నిన్న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో, మద్యం మత్తులో తనంతట తానే లక్ష్మాపురం శివారులోని మూసి వాగు బ్రిడ్జిపై నుండి దూకాడు .ఈ సమాచారం అందుకున్న వెంటనే రామన్నపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, %ూాణ=ఖీ%





బృందం సహాయంతో రక్షణ చర్యలు చేపట్టామని. అత్యంత అప్రమత్తంగా రాత్రి సాగిన ఆపరేషన్‌లో చివరికి యువకుడిని సురక్షితంగా ప్రాణాలతో బయటకు తీశామని తెలియజేశారు. రామన్నపేట మూసి పరివాహక ప్రాంతాలలో వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని, రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలిపారు. ఈ సంఘటనతో గ్రామస్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వరదలకు ప్రాణాలు పోవాల్సిన పరిస్థితిలో ప్రాణాలకు తెగించి పోలీసులు, %ూాణ=ఖీ% సిబ్బంది చేసిన సహాయ చర్యలకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నల్లగొండ పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్...



నల్లగొండ, అక్షర కలం ప్రతినిధి :

ప్రభుత్వ ఆసుపత్రి ముందు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకొనేలా అధికారులకు ఆదేశం..పట్టణంలో ప్రజలకు,వాహనదారులకు ట్రాపిక్ సమస్యలు కలగకుండా సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపిన జిల్లా ఎస్పీ.. జిల్లా ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలి జిల్లా ఎస్పీ.



# ఈకేవైసీ టిహెచ్ఆర్ నూరు శాతం పూర్తి చేయాలి

## జిల్లా సంక్షేమ అధికారి కెవి కృష్ణవేణి

నల్గొండ , అక్షర కలం /ప్రతినిధి

అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్న వారి వివరాలు ఈకేవైసీ టిహెచ్ఆర్లలో నూరు శాతం పూర్తిచేయాలని, దానికి అనుగుణంగానే వచ్చే నెల పౌష్టికార ఇండెంట్ వస్తుందని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.వి కృష్ణవేణి అన్నారు. శనివారం నల్గొండ ప్రాజెక్ట్ పరిధిలోని చర్లపల్లి సెక్టార్ అంగన్వాడి టీచర్ల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఈకేవైసీ టిహెచ్ఆర్ ప్రకారంగానే నిధులు విడుదల చేస్తామని ప్రకటించిందని లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం ఈకేవైసీలు 96% ఉందని దాన్ని



రేపటిలోగా నూరు శాతం టిహెచ్ఆర్ లు 66శాతం మాత్రమే ఉందని దాన్ని రేపటిలోగా 90 శాతానికి పెంచితేనే వచ్చే నెలకు సంబంధించిన ఇండెంట్ వస్తుందని తెలిపారు. ఆన్లైన్ పూర్తి చేసిన వారికి మాత్రమే పౌష్టికాహారం అందించేందుకు వీలుంటుందని తెలిపారు. టీచర్లు అధికారులు సమన్వయంతో పని చేస్తూ వాటిని నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. చిన్నారులంతా ప్రైవేటు స్కూళ్లకు కాకుండా అంగన్వాడి కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. అంగన్వాడి సర్వే జనాభా వెయ్యి మందికి పైగా ఉంటే సర్వేలోని చిన్నారులందరిని నమోదు చేసి 20 మందికి తగ్గకుండా అంగన్వాడి స్కూల్ కి వచ్చేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు అంగన్వాడి సెంటర్లు సమయానికి తీస్తూ సిబ్బంది యూనిఫామ్ ధరించాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున అద్దె భవనాలు ఏమైనా శిధిలావస్థలో ఉంటే వెంటనే వాటిని మార్చాలని, కరెంటు ఇతర ప్రమాదం కలిగే సెంటర్లు ఉంటే వాటిని యజమాలతో చెప్పి మరమ్మతులు చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో సిడిపిఓ తూముల నిర్మల సూపర్వైజర్ పార్వతి అంగన్వాడీ టీచర్లు కుర్షిదాబేగం, సుశీల, విజయ, రజిత, మంగ, సావిత్రమ్మ, పకృతాంబ, సునంద,పుష్పమ్మ, శంకరమ్మ, లావణ్య, లక్ష్మమ్మ, శిరిష, అనిత తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు బానిసకాకుండా మంచి మనుషులుగా ఎదగాలి..

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. నాగరాజు అభిభాషణ

నల్లగొండ అక్షర కలం/ ప్రతినిధి :









యువత అంతా చెడు వ్యసనాలకు బానిసకాకుండా సమాజంలో మంచి మనుషులుగా ఎదగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. నాగరాజు అన్నారు. శనివారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలోని సాంస్కృతిక విభాగం,ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు జిల్లా న్యాయసేవల అధారిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాగింగ్, డ్రగ్స్, గిరిజనుల హక్కుల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భారతీయ న్యాయసేవల ఆధారిటీ వక్షాన ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థులు ఎలాంటి నేరాలకు, వ్యసనాలను లోనుకాకుండా జాగ్రత్తవడాలని సూచించారు. ఒకసారి కేసైతే భవిష్యత్లో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగం రాదనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. మన భారతీయ సంప్రదాయాల ప్రకారం మనిషికి నాలుగు ఆశ్రమాలున్నాయని అందులో బ్రహ్మచర్యాశ్రమమే ప్రధానమైందని అన్నారు. ఈ దశలోనే మనిషి నిజమైన మనిషిగా ఉంటాడని అన్నారు. మనసున్నవాడే మనిషని, విద్యార్థులు మనిషి లక్షణాలు కలిగి ఉంటారని అన్నారు. ఈ సందర్భంలో చెప్పిన రెండు చిన్న కథలు ఆకట్టుకున్నాయి. పిల్లలకు చాక్లేట్లు, పెద్దలకు మందుసీసాలు, ఆడవాళ్లకు సీరియల్స్ వ్యసనంగా మారాయని వాటికి వీలైనంత దూరంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు ఒక ఆశతో పిల్లల్ని చదిస్తుంటారని వాళ్ల ఆశను నిలబెట్టే బాధ్యత విద్యార్థుల మీద ఉందని తెలిపారు. విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ కల్గియుండి ప్రతి విషయం మీద అవగాహన కల్గియుండాలని అన్నారు. సమయం అందరికీ ఇరవై నాలుగు గంటలేనని, అందులో ముప్పావు వంతు నిద్రకే ఖర్చు అవుతుందని మిగిలిన సమయాన్ని జాగ్రత్తగా వాడుకోవాలని అన్నారు. చట్టాల మీద అవగాహన కల్గి ఉండాలని నాకు తెలియదని తప్పించుకోవడానికి వీలు లేదని అన్నారు. ఒకసారి నేరస్థునిగా మారితే వ్యక్తిత్వం మీద మరక వడుతుందని గ్రహించాలని అన్నారు. ఇప్పుడంతా సెల్ ఫోన్స్ చూడడంలోనే గడిపేస్తున్నారని దాని వల్ల ఆయుష్షు తగ్గి కనుచూవు మందగిస్తుందని తెలుసుకోవాలని అన్నారు. ప్రణాళిక వేసుకొని బ్రహ్మ ముహూర్తంలో చదవాలని సూచించారు. నిరంతరం చదివి మంచి పౌరులుగా మారాలని కోరారు. అంతకు ముందు సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ కళాశాలలో ఇలాంటి న్యాయ అవగాహన సదస్సులు నెలకు ఒకసారైనా పెట్టాలని జిల్లా న్యాయసేవల విభాగాన్ని కోరారు. అనంతరం కార్యక్రమానికి గౌవర అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు న్యాయమూర్తి మరియు ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి కె. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ చట్టానికి సంబంధించిన విషయాలు సాధారణంగా బోర్ గానే ఉంటాయని కాని దానితో పని వడినప్పుడు అవి ఇష్టంగా మారుతాయని అన్నారు. ప్రతి విద్యార్థి కనీస చట్టాల అవగాహన కల్గియుండాలని అన్నారు. ర్యాగింగ్ కు పాల్పడుతున్నప్పుడు హీరోలాగా ఫీల్ అవుతామని కాని తరువాత దాని ప్రభావం కనిపిస్తుందని అన్నారు. జీవితంలో దవాఖానాకు, పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండా ఉండాలని అన్నారు. అందరూ చట్టానికి లోబడి ఉండాలని సూచించారు. ర్యాగింగ్ కేసులు వస్తే ఏ న్యాయవాది ఆ కేసును వాదించవద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులు లక్ష్మీ బృందం, నర్మద, ర్యాగింగ్, డ్రగ్స్ కు వ్యతిరేకంగా, గిరిజన హక్కుల కోసం పాడిన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సివల్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి వి. వురుషోత్తం రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి చత్రు నాయక్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. మద్దిలేటి, బార్ అసోషియేషన్ అధ్యక్షులు కె. అనంత రెడ్డి, జన విజ్ఞాన వేదిక కందుకూరి సుదర్శన్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. వి. రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్, సాంస్కృతికశాఖ కార్యదర్శి డా. వెల్దండి శ్రీధర్, ఎన్సిసి ఆఫీసర్ సుదాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. బి. అనిల్ కుమార్, వెంకటరెడ్డి, డా. ఏ. మల్లేశం, కోటయ్య, శివరాణి, సావిత్రి, అధ్యాపకులు డా. మునిస్వామి, డా. ఎం. అనిల్ కుమార్, కోర్టు సూపరింటెండెంట్లు రాంబాబు, స్వర్ణలత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి కేడెట్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వేలంలో లడ్డు దక్కించుకున్న ముస్లిం

## మతసామరస్యానికి నిదర్శనం

## సన్మానించిన ఉపాధ్యాయులు

చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)

మతసామరస్యానికి నిదర్శనంగా చిట్యాల లో గణేష్ లడ్డూను ఒక ముస్లిం దక్కించుకున్నారు. చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రో పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద లడ్డు వేలం పాట శనివారం నిర్వహించారు. పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి సోను సోయల్ తండ్రి షేక్ అజీముద్దీన్ వేలంలో గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అజీముద్దీన్ మాట్లాడుతూ... గణపతి లడ్డు దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మతాలకు అతీతంగా స్నేహభావంతో ఒకరికొకరు పండుగల్లో పాలు పంచుకోవాలని అన్నారు. ప్రజలందరూ స్నేహభావంతో మెలగాలనేది తన అభిప్రాయమని, అలాంటి సబ్బుద్దిని వినాయకుడు అందరికీ ప్రసాదించాలని పేర్కొన్నారు. మత సామరస్యానికి ప్రత్యేకగా నిలిచి వేలం లో పాల్గొని లడ్డూను కైవసం చేసుకున్న షేక్ అజీముద్దీన్ ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955